


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in








EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:104 WEDNESDAY,SEPTEMBER 23,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :104 బుధవారం, సెప్టెంబర్ 23, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




## దసరా నుంచి కొత్త పెన్షన్లు

### తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రంలో కొత్త పెన్షన్ల మంజూరుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.5 లక్షల మంది నూతన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేశారు. నూతన పెన్షన్ల పంపిణీకి సంబంధించి ప్రస్తుతం దరఖాస్తుల దర్యాప్తు, వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా ఈ వెరిఫికేషన్ ప్రక్రియను **మిగతా2లో**



## 43 లక్షల మంది ఓట్లకు ముప్పు!

### వాటిలో రాజధాని నగరంలోనే అత్యధికం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**సర్ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో సుమారు 43 లక్షల మంది ఓట్లు గల్లంతయ్యే అవకాశముంది. 92 లక్షల మందికి నోటీసులిచ్చినా ఇందులో 53శాతం మంది విచారణకు హాజరుకాలేదు. వారిలో హైదరాబాద్? ఓటర్లే అత్యధికంగా ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులకు స్పందించని 43 లక్షల మందికి పైగా ఓటర్లకు తుది జాబితాలో చోటు దక్కే అవకాశాలు సన్నగిల్లాయి. గడువులోగా స్పందించని వారంతా రీషెడ్యూల్‌కు దరఖాస్తు చేసుకుని విచారణకు హాజరు కావాలి. లేదంటే ఆ ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం పొంచి ఉంది. సర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి నోటీసుల ప్రక్రియ **మిగతా2లో**

# దళితులు ఆదివాసీ గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష
- ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు కేటాయిస్తున్నట్లు రేవంత్ వెల్లడి
- విద్యా వికాసమే పేదరికాన్ని నిర్మూలిస్తుందని వ్యాఖ్య




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్ రెడ్డి దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం **మిగతా2లో**



## నేను నల్గొండలో అద్దె ఇంట్లోనే ఉంటున్నా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తమకు సొంత ఇల్లు కూడా లేదని, ఇప్పటికీ నల్గొండలో అద్దె ఇంట్లోనే నివాసం ఉంటున్నానని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఫామ్‌హౌస్‌లు, విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారని ఆరోపిస్తూ, తమకు అలాంటి ఆస్తులు లేవని ఆయన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. తాను ప్రజాసేవకే ప్రాధాన్యత ఇస్తున్నానని, అనవసరమైన ఆరోపణలు చేసే ముందు బిఆర్ఎస్ నాయకులు **మిగతా2లో**



## జూరాల సందర్శనకు వెళ్తున్న రాంచందర్‌రావు అరెస్ట్ ఖండించిన బండి సంజయ్

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అరెస్టు**
**పలువురు నేతల హౌస్ అరెస్టు**
**నీళ్లు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు**
**రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా?**
**రేపటిలోగా జూరాల కాలువలకు నీరు విడుదల**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**జూరాల ప్రాజెక్టు సందర్శనకు బీజేపీ పిలుపునివ్వడంతో జడచర్ల వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. జలాశయం వద్దకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుని పోలీసులు అరెస్టు చేశారు. కషాయం కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. జూరాల ప్రాజెక్టు జల జగడం రాజకీయంగా రసవత్తరంగా మారింది. సోమ వారం బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు, పోలీసులకు మధ్య వాగ్వాదాలు చోటుచేసుకోగా, **2లో**



## నిమ్స్ వైద్యుడి నివాసంలో ఏసీబీ సోదాలు

2

**రూ. 80 కోట్లకు పైగా ఆస్తుల గుర్తింపు**
**నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్‌పై ఏసీబీ దాడులు**
**రూ.80 కోట్లకు పైగా విలువైన ఆస్తులను గుర్తించిన అధికారులు**
**హైదరాబాద్, విశాఖ, ఇతర ప్రాంతాల్లో ఫ్లాట్లు, ప్లాట్లు, బంగారం**
**బ్యాంకుల్లో రూ.41 లక్షల నగదు, ప్రైవేటు సంస్థల్లో రూ.35 లక్షల పెట్టుబడులు**
**20 ఏళ్లుగా నిమ్స్‌లో పనిచేస్తున్న లక్ష్మీభాస్కర్‌పై గతంలోనూ ఆరోపణలు**

# హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం

**అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి**
**హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం**
**వాయుగుండం ప్రభావంతో తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన**
**ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 20 జిల్లాలకు భారీ వర్ష హెచ్చరిక**
**అధికారులను అప్రమత్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, మల్కాజిగిరి, బోయిన్‌పల్లి, అంబర్‌పేట, కోఠి, లక్డీకాపూల్ వంటి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై వర్షపు నీరు భారీగా చేరడంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా షేక్‌పేట పరిసర **మిగతా2లో**






# దళితులు ఆదివాసీ గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్ రెడ్డి దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం లబ్ధిదారులు దళితులేనని అన్నారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సన్నబియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందిస్తున్నామని, అత్యా చార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అత్యాచార బాధి తులకు పరిహారాన్ని గ్రీన్‌ఛానల్ ద్వారా విడుదల చేయిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలను చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి పిలుపుని చ్చారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిర మ్మను ఇప్పటికీ మరిచిపోలేదని, 25 లక్షల ఎకరాల కు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగా ంధీదని కొనియాడారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్?లో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ప్రభు త్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యా ర్థులకు నర్సరీ నుంచి పన్నెండో తరగతి వరకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తున్నామని, రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నామని, సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగలుగుతున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని, బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్‌తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్‌లో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నానని వెల్లడించారు. చదువొక్కటే జీవితాలను మారుస్తుందని, అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదని, పిల్లల్ని చదువు వైపు, క్రీడలవైపు ప్రోత్సహించాలని సీఎం కోరారు. రాజకీయాలకి అతీతంగా ఈ వర్గాల అభివృద్ధి చేసుకుందమని, ఈ ప్రభుత్వం మీది మీ కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు.

# 43 లక్షల మంది ఓట్లకు ముప్పు!

తెలంగాణ వ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులకు స్పందించని 43 లక్షల మందికి పైగా ఓటర్లకు తుది జాబితాలో చోటు దక్కే అవకాశాలు సన్నగిల్లాయి. గడువులోగా స్పందించని వారంతా రీషెడ్యూల్‌కు దరఖాస్తు చేసుకుని విచారణకు హాజరు కావాలి. లేదంటే ఆ ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం పొంచి ఉంది. సర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి నోటీసుల ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.

**92 లక్షల మందికి నోటీసులు**

సర్ ప్రక్రియ సాగుతున్న కొద్దీ ఓటర్లు తమ ఓటు హక్కును నిలుపుకునేందుకు నానా తిప్పలు పడాల్సి వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నాటికి 92 లక్షల 88 వేల మందికి నోటీసులు రూపొందించారు. ఇందులో 82 లక్షల మందికి నోటీసులు అందాయి. అయితే వారిలో 43 లక్షల 98 వేల మంది గడువులోగా గుర్తింపు కార్డులతో విచారణకు హాజరుకాలేదు. మరో 38 లక్షల మంది ఓటర్లు హాజరవగా ఇప్పటి వరకు 27 లక్షల మంది పత్రాలు చూపి ఓటు నిలబెట్టుకోగలిగారు. మిగిలిన వారి వివరాలు విచారణలో ఉన్నాయి.

**వారిలో 96 శాతం మంది సమాధానమివ్వలేదు**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో 66 వేల 342 మంది ఓటర్లకు అనామలీస్, అన్‌మ్యాపింగ్ పేరుతో నోటీసులివ్వగా వారిలో 63,984 అంటే దాదాపు 96 శాతం మంది గడువులోగా సమాధానం ఇవ్వలేదు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 3 లక్షల మందికి నోటీసులిస్తే 2 లక్షల 48 వేల మంది ఇప్పటివరకు స్పందించలేదు. ఇంచుమించు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొంది

**బీఎల్?వోలు తగిన సమాచారం ఇవ్వడం లేదు**

బీఎల్?వోలు నోటీసులను సక్రమంగా అందించకపోవడం, గుర్తింపు కార్డుల సేకరణ, ఎన్నికల అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, ఓటర్లలోనూ అవగాహన కొరవడడం వంటివి ఈ పరిస్థితికి కారణాలుగా తెలుస్తోంది. తమకు నోటీసులు వచ్చిన విషయం కూడా తెలియదని బీఎల్?వోలు తగిన సమాచారం ఇవ్వడం లేదని పలువురు ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా 10 లక్షల మందికిపైగా నోటీసులు అందించాల్సి ఉంది. నోటీసులు అందినవారిలో చాలా మంది ఓటర్లు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, రేషన్‌కార్డు వంటివి తీసుకెళ్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జాబితాలో ఇవి లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. అత్యధికంగా హైదరాబాద్ పరిధిలోనే గ్రేటర్ హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి నోటీసులు అందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు విచారించిన 38 లక్షల మంది ఓటర్లలో గుర్తింపు కార్డులు చూపించిన తర్వాత అన్నీ సక్రమంగా ఉన్న వారు 27 లక్షల 44 వేల మంది మాత్రమే. వీరిని ఓటర్ల తుది జాబితాలో పెట్టనున్నారు. చాలా ఓట్లు జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అత్యధికంగా 31 లక్షల 91 వేల మందికి నోటీసులివ్వగా 19 లక్షల 47 వేల మంది స్పందించలేదు. లక్ష మంది ఓటర్లకు పైగా స్పందించని జిల్లాలు 13 ఉన్నాయి.

**నోటీసుల ప్రక్రియను వేగవంతం చేయాలి**

ఎస్ఐఆర్ నోటీసుల ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సర్ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో సీఈవో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నోటీసుల జారీలో బీఎల్‌ఏలను భాగస్వామ్యం చేయవద్దని కేవలం ఇళ్లను గుర్తించడానికి మాత్రమే వారి పాత్ర పరిమితం చేయాలని సీఈవో స్పష్టం చేశారు.తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది : సీఎం రేవంత్ రెడ్డి

# జూరాల సందర్శనకు వెళ్తున్న రాంచందర్‌రావు అరెస్ట్
## ఖండించిన బండి సంజయ్

జూరాల ప్రాజెక్టు సందర్శనకు బీజేపీ పిలుపునివ్వడంతో జడచర్ల వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. జలాశయం వద్దకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుని పోలీసులు అరెస్టు చేశారు. కషాయం కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. జూరాల ప్రాజెక్టు జల జగడం రాజకీయంగా రసవత్తరంగా మారింది. సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు, పోలీసులకు మధ్య వాగ్వాదాలు చోటుచేసుకోగా, తాజాగా ప్రాజెక్టు సందర్శనకు బీజేపీ పిలుపునివ్వడంతో జడ్చర్ల వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జలాశయం వద్దకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు అరెస్టు చేశారు. దీంతో అక్కడ గందరగోళ వాతావరణం తలెత్తింది.

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అరెస్టు**

జూరాల నుంచి నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జూరాల సందర్శనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ప్రాజెక్టు వద్దకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును పోలీసులు అరెస్టు చేయడంతో గొడవ మరింత ముదిరింది. రాంచందర్‌రావు అరెస్టుకు నిరసనగా కాషాయం కార్యకర్తలు జడ్చర్ల జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రైతుల క్షేమం కోసం పాటుపడుతున్న తమను అరెస్టు చేయడాన్ని రాంచందర్ రావు, నేతలు తప్పుబట్టారు. అరెస్టుతో తమ లక్ష్యం ఆగదని పేర్కొన్నారు.

**పలువురు నేతల హౌస్ అరెస్టు**

ఈ క్రమంలో బీజేపీ శ్రేణులను ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకుంటున్నారు. ప్రాజెక్టును సందర్శించేందుకు వెళ్తున్న జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డిని పోలీసులు ఉదయం 6 గంటలకు వారి నివాసం వద్ద గృహ నిర్బంధం చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకటరాములు, పార్టీ నేత వెంకటేశ్వర్ రెడ్డిని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే పర్యటనలను అడ్డుకోవడం సరికాదని పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు మద్దతుగా జూరాల వెళ్తుంటే జడ్చర్లలో నన్ను నిర్బంధించారు. మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారే తప్ప సమస్యలను పరిష్కరించట్లేదు. కేవలం జూరాలలోనే కాదు, రాష్ట్రం మట్టుత్తం నీటి సమస్య ఉంది. ఎల్‌నినోపై రైతులకు ముందుగానే అవగాహన కల్పించాల్సింది. పంట వేసుకున్న తర్వాత నీరు ఇవ్వం అని చెప్పడం దుర్మార్గం. మమ్మల్ని ఆపినా రైతు ఉద్యమం ఆగదు" – రాంచందర్‌రావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

**నీళ్లు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు**

తనను గృహనిర్బంధం చేయడంపై డీకే స్నిగ్ధారెడ్డి పోలీసుల తీరును ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు నీళ్లు ఇవ్వరు నీళ్లు అడిగే వాళ్లను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే పంటలను దృష్టిలో పెట్టుకొని నీటిని విడుదల చేయాలని ఆమె కోరారు. ఎగువ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టుల్లో నీరు పుష్కలంగా ఉన్నాయని, అక్కడి నుంచి ఒక 5 టీఎంసీలు దిగువ



జూరాలకు విడుదల చేసుకుంటే ఇక్కడున్న రైతులకు సాగునీరు అందించవచ్చని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో సంప్రదింపులు చేసి నీటిని విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఒకవేళ రైతులకు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆమె అన్నారు.

**రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా?**

రాంచందర్‌రావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. బీజేపీ నాయకుల హౌస్ అరెస్టులు దుర్మార్గమని చెప్పారు. జూరాల ప్రాజెక్టును సందర్శించి రైతులను కలిసేందుకు వెళ్తే తప్పేముందిని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా, నిర్బంధ పాలన నడుస్తోందా అని నిలదీశారు. రాంచందర్‌రావు సహా బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలని కోరారు. జూరాల ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడాలన్నారు. తక్షణమే జూరాల ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని సూచించారు. "రాంచందర్‌రావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం. బీజేపీ నాయకుల హౌస్ అరెస్టులు దుర్మార్గం. జూరాల ప్రాజెక్టును సందర్శించి రైతులను కలిసేందుకు వెళ్తే తప్పేముంది? రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా? నిర్బంధ పాలన చేస్తున్నారా? రాంచందర్‌రావు సహా బీజేపీ నేతలను వెంటనే విడుదల చేయాలి. జూరాల ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడాలి. తక్షణమే జూరాల ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలి" – బండి సంజయ్, కేంద్రమంత్రి

**రేపటిలోగా జూరాల కాలువలకు నీరు విడుదల**

ఈ రోజు సాయంత్రం లేదా రేపటిలోగా జూరాల కాలువలకు నీటిని విడుదల చేసే అవకాశముంది. ఎగువ నుంచి జూరాల ప్రాజెక్టుకు 1,700 క్యూసెక్కుల వరద నీరు చేరింది. ఎగువ నుంచి వస్తున్న వరదను అనుసరించి నీటిని విడుదల చేసే యోచనలో అధికారులున్నారు. ఎన్నిరోజులు నీటిని వదలాలనే అంశంపై అధికారులు సాయంత్రం నిర్ణయం తీసుకోనున్నారు.

# దసరా నుంచి కొత్త పెన్షన్లు
## తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం..

నూతన పెన్షన్ల పంపిణీకి సంబంధించి ప్రస్తుతం దరఖాస్తుల దర్యాప్తు, వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా ఈ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. అర్హుల జాబితాను త్వరలోనే పూర్తి చేసి, దసరా నాటికి కానుకగా కొత్త పెన్షన్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసేందుకు లేదా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

# నేను నల్గొండలో అద్దె ఇంట్లోనే ఉంటున్నా
## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.

తమకు సొంత ఇల్లు కూడా లేదని, ఇప్పటికీ నల్గొండలో అద్దె ఇంట్లోనే నివాసం ఉంటున్నానని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఫామ్‌హౌస్‌లు, విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారని ఆరోపిస్తూ, తమకు అలాంటి ఆస్తులు లేవని ఆయన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. తాను ప్రజాసేవకే ప్రాధాన్యత ఇస్తున్నానని, అనవసరమైన ఆరోపణలు చేసే ముందు బిఆర్ఎస్ నాయకులు తమ సొంత ఫామ్‌హౌస్‌లు మరియు ఆస్తుల గురించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నల్గొండ ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని మంత్రి వెల్లడించారు.

# నిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంట ఏసీబీ సోదాలు.. 80 కోట్లకు పైగా అక్రమాస్తుల గుర్తింపు

నిజామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆసుపత్రి వైద్యుడు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నోరి లక్ష్మీభాస్కర్ నివాసం, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం భారీ సోదాలు నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీభాస్కర్ నివాసంతో పాటు ఆయనకు చెందిన ఏడు వేర్వేరు ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. ఈ సోదాల్లో అధికారుల అంచనా ప్రకారం దాదాపు 80 కోట్ల రూపాయలకు పైగా విలువైన స్థిర, చరాస్తులను గుర్తించినట్లు సమాచారం అందుతోంది. ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న ముఖ్యమైన ఆస్తుల్లో కూకట్‌పల్లిలోని రెండు విలాసవంతమైన ఫ్లాట్లు ఉన్నాయి. వీటితో పాటు మణికొండ, పేట్ బషీరాబాద్, కూకట్‌పల్లి ప్రాంతాల్లోని ఐదు వేర్వేరు అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం పరిధిలో 800 గజాల విలువైన స్థలాన్ని కూడా అధికారులు కనుగొన్నారు. వీటితో పాటు సోదాల సమయంలో పెద్ద మొత్తంలో నగదు, కేజీల కొద్దీ బంగారం లభ్యమైనట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. ఆదాయానికి మించిన ఆస్తుల సేకరణ కింద కేసు నమోదు చేసి ఏసీబీ అధికారులు తదుపరి విచారణ వేగవంతం చేశారు.

# హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం..



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, మల్కాజిగిరి, బోయిన్‌పల్లి, అంబర్‌పేట, కోఠి, లక్డీకాపూల్ వంటి అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై వర్షపు నీరు భారీగా చేరడంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా షేక్‌పేట పరిసర ప్రాంతాల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాయుగుండం ప్రభావంతో మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం సహా ఎనిమిది జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేయగా, మరో 20 జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ చేసింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. సహాయక బృందాలు, కంట్రోల్ రూమ్‌లు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 22:






పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లు, నిర్వహణపై పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చారిత్రక ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. యువ టూరిజం క్లబ్ లో నమోదయి ఉన్న విద్యార్థులకు పర్యాటక, వారసత్వ సంపద పై మండల, జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ, డిఐఈఓలకు సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో ఈ నెల 25 వ తేదీన వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం గొల్లల గుడి వద్ద హెరిటేజ్ వాక్ ను పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని పేర్కొన్నారు. హెరిటేజ్ వాక్ లో యువ టూరిజం క్లబ్ విద్యార్థులు, యువత, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. రామప్ప ఆలయ ప్రాంగణంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు పర్యాటకశాఖ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. 26వ తేదీన ఉదయం 8 గంటలకు తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లాలోని చారిత్రక ప్రదేశాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఇంచార్జీ జిల్లా పర్యాటక శాఖ నోడల్ అధికారి ధర్మ నాయక్ డీఈవో సిద్ధార్థ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

-శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలి.

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రకటనలో ద్వారా తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా సుమారు 1,000 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. నిమజ్జన శోభాయాత్రలు జరిగే ప్రధాన మార్గాలు, నిమజ్జన ప్రదేశాలు, రద్దీ ప్రాంతాలు, సున్నితమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భద్రాచలం నిమజ్జనం ఘాట్ వద్ద పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఘాట్ పరిసరాల్లో పోలీస్ సిబ్బందిని అధిక సంఖ్యలో మోహరించి, రద్దీ నియంత్రణ, వాహనాల రాకపోకలు, పార్కింగ్, శోభాయాత్రల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల మళ్లింపు, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. శోభాయాత్రల్లో డీజేలు, అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ సిస్టమ్స్, టపాసులకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమని, నిమజ్జన సమయంలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లు, రెస్క్యూ సిబ్బంది, అత్యవసర సేవల బృందాలు, రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకరమైన నీటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో బ్లూకోట్స్, మొబైల్ పెట్రోలింగ్, ట్రాఫిక్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీస్, అగ్నిమాపక, వైద్య, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, శోభాయాత్ర నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అనంతారం బ్రిడ్జి పనుల కోసం రెండో రోజుకు చేరిన అక్కెం నాగరాజు ఆమరణ దీక్ష - టీడీపీ సంఘీభావం

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 22 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలంలోని అనంతారం బిక్కవాగు వంతెన అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ యువజన నాయకుడు, బీజేపీ నాయకుడు అక్కెం నాగరాజు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. బ్రిడ్జికి రెండు వైపులా అప్రోచ్ బీటీ రోడ్డు నిర్మించకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, అధికారులు స్పందించకపోవడంతోనే దీక్ష చేపట్టాల్సి వచ్చిందని నాగరాజు పేర్కొన్నారు. నాగరాజు దీక్షకు పార్టీలకతీతంగా మద్దతు లభిస్తోంది. ఇల్లంతకుంట తెలుగుదేశం పార్టీ నాయకులు దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అన్నాడి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కేతిరెడ్డి మల్లారెడ్డి, కమటం రాజిరెడ్డి, మండల కన్వీనర్ ఎల్లోజి, మిద్దె మైసయ్య, కమటం రాములు, చొప్పరి రాంచంద్రం, వొల్లాల రవి, ఆకుల శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# త్వరలో సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధం






-ప్రభుత్వ పాటశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది

-ఈ పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతయి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణపత్రిక) 22 సెప్టెంబర్

ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా మెదక్ ,సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు అల్పాహారం అందించే సెంట్రాలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ ప్రభుత్వం ,హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రలైడు కిచెన్ ను పరిశీలించారు. కిచన్ సామాగ్రి, కిచెన్ యంత్రాలను పరిశీలించారు. కిచన్ యంత్రాల సామాగ్రి సామర్ధ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. త్వరలో గౌరవ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయిందన్నారు. ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వర్తిస్తుందని, దీని ద్వారా పాఠశాలలో నాణ్యమైన చదువు తో పాటు పౌష్టికమైన అల్పాహారం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 395 పాఠశాలలోని,30 వేల మంది విద్యార్థులకు వర్తిస్తుందన్నారు. ఈ పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని, త ద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ వో రాజు, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు,మెదక్ కిచెన్ ప్లాంట్ మేనేజర్ పునీత్ త్రిపాఠి , హెచ్ కె ఎం ట్రస్ట్ ఆర్గనైజర్ వీర ,డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ నవీన్ ,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం బ్రేక్ ఫాస్ట్ ఇన్చార్జ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలలను పనిలో పెట్టుకోవద్దు




తానూర్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని బోరిగాంలో బాల కార్మిక నిర్మూలనపై డ్రీమ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కాస దత్తు మాట్లాడుతూ బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని వారు చదువుకునేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్, ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నోర గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



ముధోల్: 22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ఒకే గ్రామం..ఒకే మట్టి వినాయకున్ని ప్రతిష్టించిన గన్నోర గ్రామాన్ని యువకులు ఆదర్శంగా తీసుకోవాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. మంగళవారం మండలంలోని గన్నోర గ్రామంలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎస్సై వినాయకునికి పూజలను చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు కేవలం రెండు బాక్సుల సౌండ్ సిస్టమ్‌ను వినియోగించడం విశేషమన్నారు. గ్రామ ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుక వచ్చి ఐక్యతతో గణేశ్ ఉత్సవాల ను నిర్వహించేల కృషి చేసిన సర్పంచ్ అప్పల రాజు, గ్రామస్థులు అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం ఎస్సై ను శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాపేవార్ కిష్ట య్య,నాయకులు నర్సారెడ్డి, దశ రథ్, పీ.రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరి రూపంలో శోభాయమానమైన గణనాథుడు

– కూష్మాండ హారతితో భక్తుల ఆధ్యాత్మిక సందడి

ఆత్మకూరు: సెప్టెంబర్ 22,( తెలంగాణ పత్రిక):



మండల కేంద్రంలోని హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడు మంగళవారం శాకంబరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పుష్పాలు, కూరగాయలు, ఆకుకూరలతో శాకంబరి అలంకరణలో కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం కూష్మాండ హారతితో గణనాథుడికి వైభవంగా పూజలు జరిపారు. హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన పూజా కార్యక్రమాలతో గణపతి మండపం భక్తి పారవశ్యంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో సమితి నిర్వాహకులు కొంపెల్లి రవీందర్, వెలిదె కపిల్, మార్త రంజిత్ కుమార్, వడ్డేపల్లి రాజు, కందగట్ల విజయకుమార్, కొంపల్లి మణికుమార్, సంజీవ్ కుమార్, జ్ఞానేశ్వర్ ,రాజమౌళి, కృష్ణమూర్తితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి బీజేపీ నాయకులు, కార్యకర్తలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 22:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి వారికి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కుత్బుల్లాపూర్ మాజీ మహిళా మండల అధ్యక్షురాలు జి. స్వప్నతో పాటు గడ్డం గాయత్రి, మమత, రాధ ఉన్నారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి డివిజన్ అధ్యక్షుడు శివకుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు ఇల్లేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ మండల వైస్ ప్రెసిడెంట్ శివాజీ, నాగరాజు, సాయి యాదవ్, ఓబీసీ సెల్ డివిజన్ అధ్యక్షుడు రామ్ యాదవ్, తిరుపతిరావు, సి.హెచ్. నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు విజయ్ నాయక్, వెంకటేష్, నవీన్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతు ఐడీ పొందండి

**-సెప్టెంబర్ 30 నాటికి 100% ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి కావాలి**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 22 సెప్టెంబర్

రైతులు తప్పనిసరిగా రైతు నమోదు (Farmer Registry) చేసుకొని, రైతు ఐడీ (Farmer ID)ని పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రైతు నమోదు (Farmer Registry) చేసుకున్న రైతులు కింది లింక్‌ను https://tlfr.agristack.gov.in/farmer-registry-tl/#/check Enrolment Status ఓపెన్ చేసి, తమ ఆధార్ నంబర్ నమోదు చేయాలని తెలిపారు. ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీ నమోదు చేసిన అనంతరం తమ Farmer ID నంబర్‌ను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. సెప్టెంబర్ 30 నాటికి 100% ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి కావాలన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎడ్ బిడ్ గ్రామంలో చెత్త బుట్టల పంపిణీ



ముధోల్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి చెత్త బుట్టిలను ఎంపీఓ శివకుమార్ గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటింటికి తడి, పొడి చెత్త ను వేరువేరుగా చేసి బుట్టిల్లో వేయాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించి అధికారులు సలహాలు,సూచనలు పాటించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛహి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్ చందర్ రెడ్డి, ఉప సర్పంచ్ భూమన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుడికి వీడ్కోలు



తానూర్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని జౌలా(బి) గ్రామం తో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో వినాయక నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. డప్పులు బ్యాండ్ మేళాలు డీజే ల మధ్య యువకులు నృత్యాలు,యువతి కోలాటాలు చేస్తూ శోభయాత్ర కన్నుల పండువగా నిర్వహించారు. సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో సంస్కృతి సంప్రదాయాలతో భజన పాటలతో గణనాథుడి శోభయాత్రగా నిర్వహించారు.ఆయ మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలిసులు , విద్యుత్ శాఖ అధికారులకు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహా గణపతి హోమం

పాలకుర్తి సెప్టెంబర్ 22(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో మహా గణపతి హోమం నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన ఈ హోమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, రాజరామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత ముందుకు అన్నవితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# స్వచ్ఛత హి సేవా.. పచ్చదనంతో ప్రగతి

**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలి: ఎంపీడీవో శ్రీధర్**

తానూర్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని భోంద్రట్ గ్రామంలో మంగళవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పర్యావరణ హిత గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణానికి హాని కలగకుండా నిమజ్జనాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలుప్రతి ఒకరు తీసుకొవాలి అన్నారు. స్వచ్ఛతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు స్వచ్ఛతలో భాగస్వాములై.. పర్యావరణ పరిరక్షణలో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. 'స్వచ్ఛ భారత్--వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శివలింగం, గ్రామ సర్పంచ్ రవీందర్ పాటిల్, కార్యదర్శి తిరుపతి రెడ్డి, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఐకెపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## రామవరం రెవెన్యూ పరిధిలో భూ రీ-సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్ అంకిత్







**-రీ-సర్వే పనులను వేగవంతం చేసి నెలన్నరలోగా పూర్తి చేయాలి.**

**-పట్టా, అసైన్‌మెంట్, అటవీ భూముల హద్దులను రికార్డుల ఆధారంగా నిర్ధారించాలి.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22

కొత్తగూడెం మండలం రామవరం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుజాతనగర్--రామవరం--గరీబ్ పేట ట్రైజంక్షన్ వద్ద జరుగుతున్న సర్వే పనులను పరిశీలించి, సర్వే పురోగతి, భూ హద్దుల నిర్ధారణ, సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామవరం రెవెన్యూ పరిధిలో సుమారు 1,950 ఎకరాల భూమికి రీ-సర్వే నిర్వహించాల్సి ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటికే గ్రామ సరిహద్దుల నిర్ధారణ చేపట్టడంతో పాటు అటవీ భూముల హద్దులను కూడా పరిశీలించినట్లు తెలిపారు. సర్వే పరిధిలో సుమారు 146 ఎకరాల మేర అటవీ భూమి ఉన్నట్లు వివరించారు. సర్వే నంబర్లు 23, 30, 31 తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వే నంబర్ 20లో పట్టా, అసైన్‌మెంట్, అటవీ భూములు కలిసి ఉన్నందున ఆయా భూముల హద్దులను రికార్డుల ఆధారంగా స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. అటవీ భూముల హద్దులు ఇప్పటికే నిర్ధారితంగా ఉన్న ప్రాంతాల్లో అనవసర జాప్యం లేకుండా మిగిలిన రీ-సర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే పరిధిలో పోడు సాగు చేస్తున్న భూములు ఉన్నాయని, అర్హులైన వారికి ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద హక్కులు కల్పించినట్లు అధికారులు వివరించారు. సుమారు 420 మందికి పైగా పట్టాదారులు ఉన్నారని, ఇందులో గిరిజనులు, ఇతర వర్గాలకు చెందిన వారు ఉన్నట్లు తెలిపారు. రీ-సర్వే ద్వారా భూ హద్దులు స్పష్టమై, హక్కుదారులకు ప్రయోజనం కలిగేలా రికార్డులను పక్కాగా రూపొందించాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం సమ్మక్క గద్దె సమీప ప్రాంతం నుంచి సుమారు 2.3 నుంచి 2.5 కిలోమీటర్ల మేర సరిహద్దు సర్వే నిర్వహించినట్లు అధికారులు వివరించారు. అక్కడ ఉన్న పాత సరిహద్దు రాళ్లు, మ్యాప్‌లు, రికార్డులను పరిశీలించి హద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. రీ-సర్వే పనులను ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా చేపట్టి నెలన్నరలోగా మొత్తం ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ భూ హద్దులను స్పష్టంగా నిర్ధారించి, భూ రికార్డుల్లో ఎలాంటి అయోమయానికి తావులేకుండా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ పుల్లయ్య, సర్వేయర్ అశోక్, ఆర్ఐ గణపతి, లైసెన్సుడ్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, అటవీశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో బంగారు భవితకు బాటలు



**-అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి**

**-తల్లులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-తంగళ్లపల్లి మండల కేంద్రంలో 9వ పోషణ మాసం కార్యక్రమం**

**-జిల్లావ్యాప్తంగా మన అంగన్వాడీ.. మన బాధ్యత**

తంగళ్లపల్లి, సెప్టెంబర్ -22, తెలంగాణ పత్రిక.

పిల్లలకు సరైన పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వడంతో వారి బంగారు భవితకు బాటలు వేయవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 9వ పోషణ మాసం సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా మన అంగన్వాడీ మన బాధ్యత. కింద ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు, బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని, కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ తదితర అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి నెలా తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని, దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు.ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు నమోదు చేయడంతో వారికి అంగన్వాడి కేంద్రంలో బాలామృతంతో పాటు ఇతర పోషక ప్రాంతాలు అందిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్ధులు చెపుతారని వివరించారు. తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ తీవ్ర పోషకాహార లోపం, తీవ్రమైన తక్కువ బరువు, మధ్యస్థ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తారని వివరించారు.సూపర్ వైజర్లు, సీడీపీఓలు తమ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేయాలని సూచించారు.పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు తల్లితండ్రుల ఇద్దరి బాధ్యతని పేర్కొన్నారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. చక్కర పదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు.తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి.గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.ఎదుగుదల లోపించిన పిల్లలకు వైద్యం అందించాలి. 5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్ళు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, సర్పంచ్ మోర లక్ష్మీరాజం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు..!

-వారం రోజులైన మురుగు నీటిని తొలగించని వైనం
-పారిశుధ్యంపై పట్టించుకోని ఎంపీడీవో

ముధోల్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఈ నెల15 తేదీన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పాఠశాల ఆవరణలో మురుగునీరు నిల్వ ఉండడంతో పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ స్థానిక ఎంపీడీవో లవ కుమార్ కు మురుగునీటి వల్ల దోమలు వృద్ధి చెంది విద్యార్థులు రోగాల బారిన పడతారని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి వారం రోజులు గడుస్తున్న మురుగునీటిని తొలగించకపోవడంతో ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం గ్రామాల్లో చెత్త, మురుగు కాలువలు, పారిశుద్ధ్యం లోపించకుండా చూసుకోవాలని అనేక





కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అధికారుల్లో చలనం లేకపోవడం ఏమిటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలను క్షేత్రస్థాయి లో అమలు చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఎంపీడీవో సమస్యను గాలికి వదిలి వేస్తున్నాడన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి. పారిశుద్ధ్య పరిస్థితులను సంబంధిత అధికా రులు ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాల్సిన అధికా రులు ఎందుకు నిర్ల క్ష్యం వహిస్తు న్నారనే ప్రశ్న లు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాల ఆవరణలో ఏర్పడిన మురుగునీటి వద్ద మరమ్మతులు చేపట్టాలని స్థానికులు,విద్యార్థులు కోరుతున్నారు

# మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

-కూరగాయల సాగుతో నిరంతర ఆదాయం
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-పెద్ద బోనాలలో వరి వదిలి కూరగాయలు సాగు చేస్తున్న ఆదర్శ రైతును అభినందించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 22, తెలంగాణ పత్రిక.

రైతులు మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాలలో రైతు కాశెట్టి మల్లయ్య ఎల్ నినో ప్రభావంతో వరి సాగును వదిలి దాదాపు నాలుగు ఎకరాల్లో వంకాయ, మిరప, కాకరకాయ సాగు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ కూరగాయల తోటను జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం వంకాయ దిగుబడి వస్తుండగా.. జిల్లా కలెక్టర్ పరిశీలించి ఆ రైతులు అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతు సంప్రదాయంగా సాగు చేస్తున్న వరిని వదిలి వివిధ రకాల కూరగాయలు సాగు



చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వంకాయ దిగుబడి వస్తుందని వివరించారు. వంకాయ మొక్కలు నాటిన 45 రోజులు నుంచి దిగుబడి మొదలై దాదాపు ఆరు నెలల వరకు ప్రతి వారం పంట చేతికి వస్తుందని వెల్లడించారు. అన్ని ఖర్చులు పోను ఏడాదికి రెండు లక్షలకుపైగా ఆదాయం వస్తుందని రైతు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఎల్ నినో ప్రభావంతో రైతులు ఉద్యానవన శాఖ అధికారుల సూచన మేరకు కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ ఇతర



పంటలు సాగు చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూరగాయలు, ఆకుకూరలు సాగుతో రైతులకు నిరంతరం ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుల నిమజ్జనం పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ ఏర్పాట్ల పరిశీలన

జగిత్యాల, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

భక్తి శ్రద్ధలతో ధర్మపురి పట్టణంలోని వినాయకుల నిమజ్జనం వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ ఏర్పాట్లను పరిశీలించారు. ధర్మపురి పట్టణంలోని గోదావరి నది రాయపట్నం గోదావరి నది వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్ పోలీస్ రెవెన్యూ అగ్నిమాపక ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండ శోభయాత్ర



నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు. వినాయక నిమజ్జనానికి కావలసిన స్టేజ్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని వైద్య సేవలు అగ్నిమాపక శాఖ మత్స్యశాఖ అధికారులు సేవలు అందించాలని నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని భారీ క్రేన్లు చిన్న క్రెన్ లు, గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ వాసులతో పాటు భక్తులు పిల్లలు తరలి



వచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తి శ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి డిఎస్పీ పురుషోత్తం రెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తహసీల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

-శాంతియుతంగా శోభాయాత్ర లు నిర్వహించాలి
-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,
ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాలజిల్లారాయికల్,సెప్టెంబర్ 22(తెలంగాణ పత్రిక ):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. పట్టణ శివారులోని వాగు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని





మాపక శాఖ, మత్స్యశాఖ, అధికారులు సేవలు అందించాలని, నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని, భారీ క్రేన్లు, చిన్న క్రెన్ లు, గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైతే అదనంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఎస్పీ పురుషోత్తం రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ , తహసీల్దార్ నాగార్జున , ఎంపిడివో చిరంజీవి , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణనాథులతో పర్యావరణానికి మేలు

-ఘనంగా గణేష్ నిమజ్జనం




ముధోల్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణనాథులతో ఎంతో మేలు జరుగుతుందని ముధోల్ ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మట్టి గణపతి నిమర్జనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది గణనాథునికి ప్రత్యేక పూజలను చేసి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. దీంతో ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అంటే పట్టి గణపతులు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతి విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శివకుమార్, ఏపీవో శిరీష రెడ్డి, ఏపీఎం గురు చరణ్, పంచాయతీ ఈ ఆన్వర్ ఆలీ, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అకినేపల్లి మల్లారంలో మహా అన్నదానం

మంగపేట, సెప్టెంబర్ 22(తెలంగాణ పత్రిక)

గణపతి నవరాత్రులను పురష్కరించుకుని మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండప వ్యవస్థాపకులు, అకినేపల్లి మల్లారం గ్రామ మాజీ సర్పంచ్ వత్సవాయి శ్రీధరవర్మ - రోజా దంపతుల సహకారంతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహా అన్నదాన



కార్యక్రమానికి భక్త జనం పోటెత్తారు. అకినేపల్లి మల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ మహా అన్నదాన కార్యక్రమంలో అకినేపల్లి మల్లారం, అకినేపల్లి మల్లారం ఎస్టీ కాలనీతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని టి.కొత్తగూడెం, చేగర్శల, దుగినేపల్లి, జానంపేట, ముకుందాపురం, భూపతిరావు పేట తదితర ప్రాంతాల నుండి విచ్చేసిన సుమారు రెండు వేల మంది భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మండప వ్యవస్థాపకులు, అకినేపల్లి మల్లారం గ్రామ మాజీ సర్పంచ్ వత్సవాయి శ్రీధరవర్మ, వత్సవాయి వశిష్ట ఆజాద్, చిట్టూరి రవిచంద్, అప్పినబోయిన మనోజ్, దూలగొండ పవన్ కళ్యాణ్, చెట్టుపల్లి వంశీ, చెట్టుపల్లి నీరజ్, చెట్టుపల్లి నవదీప్, రూప వెంకట్, కాంతి సాయి కుమార్, చెట్టుపల్లి భరత్, సెగ్గం నవీన్, ఎస్.కె. రఫీ, అప్పినబోయిన బన్నుతదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు మెడికవర్ హాస్పిటల్ బారికేడ్లు అందజేత




జగిత్యాల, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతకు సహకరించే ఉద్దేశంతో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం జగిత్యాల ట్రాఫిక్ పోలీసులకు రూ. 1.05 లక్షల విలువైన 15 ట్రాఫిక్ బారికేడ్లను అందజేశారు. మంగళవారం జగిత్యాల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో బారికేడ్లను పోలీసులకు అందించారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాల నివారణ వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు బారికేడ్లను వినియోగించనున్నట్లు తెలిపారు. ప్రజల రహదారి భద్రతకు ప్రైవేట్ సంస్థలు కూడ సామాజిక బాధ్యతతో సహకరించడం అభినందనీయమని ట్రాఫిక్ పోలీసులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కరుణాకర్ ఎస్సై బోదాసు మల్లేష్ మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ చంద్రశేఖర్ మహేష్ అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శాకాంబరి వినాయకుడికి పూజలు



పాలకుర్తి సెప్టెంబర్ 22(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ వరసిద్ధి వినాయక మండపం వద్ద వినాయకుడు శాకాంబరీ స్వరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండపం వద్ద కార్యవర్గము మాట్లాడుతూ.. శాఖంబారి వినాయకుడు అంటే సాధారణంగా శాకాంబరి దేవి తత్త్వంతో అనుసంధానమైన వినాయక స్వరూపం అని అర్థం. సమస్త వృక్ష, ఆహార సంపదను ప్రసాదించే దేవి అనే భావన. వినాయకుడు = విఘ్నాలను తొలగించే గణపతి. అందువల్ల “శాకాంబరి వినాయకుడు” అనే పేరు ప్రకృతి, పంటలు, ఆహార సమృద్ధి, ఆరోగ్యం మరియు విఘ్న నివారణకు ప్రతీకగా భావించే వినాయక స్వరూపం అనే భావాన్ని ఇస్తుంది. శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సుమారు 150 కిలోల కూరగాయలతో అందంగా వినాయకునికి దండల రూపంలో సమర్పించారు.మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మంగలహారాతులతో శాఖంబారి ఉత్సవం నిర్వాంచారని కమిటీ నాయకులు బుర్ర కుమార్ రాపాక విజయ్ సోమేశ్వర్, వి. సోమేశ్వర్ రావు తెలిపారు.

## పాఠశాలకు రూ.50వేల సీసీ కెమెరాల అందజేత

-కృతజ్ఞతలు తెలియజేసిన పాఠశాల సిబ్బంది



ముధోల్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రైమరీ పాఠశాలకు రూ.50వేల విలువైన సీసీ కెమెరాలను గిరిష్ సురేష్ బాబు సీతావార్ మంగళవారం పాఠశాల సిబ్బందికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గతంలో వారి అమ్మ గంగాబాయి - సురేష్ బాబు సీతవార్ పాఠశాల కు స్థలాన్ని విరాళంగా అందించినట్లు తెలిపారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు సీసీ కెమెరాలు అందించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. దీంతో పాఠశాల యజమాన్యం కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపయ్య నిమజ్జనం



ముధోల్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని గన్నోర,బోరిగాం గ్రామాల్లో మంగళవారం గణనాథుల నిమజ్జనం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. గత తొమ్మిది రోజులుగా గణపయ్యను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. నిమజ్జన సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లలను అందంగా ముస్తాబు చేసి వినాయకుని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డీజే సౌండ్ లు, సాంస్కృతిక కార్యక్రమాలపై యువకులు నృత్యాలను చేశారు. అనంతరం భక్తులు గణపయ్యకు హారతులను చేసి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు మధ్య నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరిగింది.

# మోదీ ప్రస్థానంపై విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

-విద్యార్థుల్లో సృజనాత్మకత, దేశాభివృద్ధిపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం

-బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు

-దేశ నాయకుల ప్రస్థానాన్ని తెలుసుకోవడం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తి

-మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్

నంగునూరు, సెప్టెంబర్ 22(తెలంగాణ పత్రిక):



విద్యార్థులు దేశ నాయకుల జీవిత చరిత్రలను తెలుసుకుని, వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని బీజేపీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు అన్నారు. ఈ నెల 17 వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు “నరేంద్ర మోదీ ప్రస్థానం--దేశాభివృద్ధిలో ఆయన పాత్ర” అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందించారు. బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వ్యాస రచనలో విద్యార్థులు నరేంద్ర మోదీ బాల్యం నుంచి ప్రజాజీవితం, గుజరాత్ ముఖ్యమంత్రిగా, అనంతరం ప్రధానమంత్రిగా ఆయన రాజకీయ ప్రస్థానాన్ని తమదైన శైలిలో వివరించారు. చిత్రలేఖన పోటీలో విద్యార్థులు దేశాభివృద్ధి, సాంకేతికత, మౌలిక వసతులు, జాతీయత తదితర అంశాలను ప్రతిబింబించే చిత్రాలను రూపొందించారు. ఈ సందర్భంగా వాసరి యాదమల్లు మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల్లోని విషయాలకే పరిమితం కాకుండా దేశ చరిత్ర, సమకాలీన నాయకుల ప్రస్థానం, దేశాభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు ఆలోచనా శక్తిని పెంచుతాయని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ జీవన ప్రస్థానంలోని వివిధ దశలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు కృషి, పట్టుదల, ప్రజాసేవ వంటి అంశాలపై అవగాహన పొందగలరని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు పాఠశాలల్లో ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. దేశ నాయకుల జీవితం, వారి ప్రజాజీవిత ప్రస్థానం గురించి తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో సాధించాలనే తపన, సామాజిక బాధ్యత, దేశం పట్ల అవగాహన పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించేందుకు పాఠశాల తరపున నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కాగా, పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బహుమతులు అందజేశారు. విజేతలకు బహుమతులతో పాటు పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు, ఉపాధ్యాయులు జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, భైరు సత్తయ్య, దీకొండ గోవర్ధన్, అదిరాల సాయినాథ శర్మ, ముస్కీరు రాజయ్య, అనరాజు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించాలి

-గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులకు మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్. సూరి సూచనలు

మంగపేట, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):





వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్. సూరి మండలంలోని గణేశ్ మహోత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం జరగనున్న గణపతి నిమజ్జనం సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.మంగపేట మండల పరిధిలోని గోదావరిలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అధికారికంగా ఎక్కడా అనుమతి లేదని ఎస్సై తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ఏటూరునాగారం మండలంలోని ముళ్లకట్ట వంతెన వద్ద నిర్వహించు కోవాలని సూచించారు. వినాయక విగ్రహాలను తరలించే వాహనాలపై మద్యం సేవించిన వారిని అనుమతించవద్దని, వాహనాలపై పరిమితికి మించి ఎవరూ ప్రయాణించకూడదని స్పష్టం చేశారు. శోభాయాత్ర సమయంలో రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మతపరమైన ప్రదేశాల వద్ద ఊరేగింపును నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడవద్దన్నారు. నిమజ్జన శోభాయాత్రలో ఇతర భక్తులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగలను గమనిస్తూ వాహనాలను నడపాలని, రహదారులను పూర్తిగా బ్లాక్ చేయకుండా ఇతర వాహనాలకు రాకపోకలకు తగినంత మార్గం ఉండేలా చూడాలన్నారు.బుధవారం జరిగే నిమజ్జన కార్యక్రమానికి పోలీస్ శాఖ తరఫున తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై టీ.వీ.ఆర్. సూరి తెలిపారు. విగ్రహాల వద్ద మద్యం సేవించి నృత్యాలు చేయడం, డీజే సౌండ్ సిస్టమ్‌తో ఇబ్బందులు కలిగించడం, భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, ఇతర చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడటం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, ఎలాంటి చిన్న అవాంఛనీయ సంఘటన జరిగినా సంబంధిత ఉత్సవ కమిటీని బాధ్యులను చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని, వినాయకుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎస్సై ఆకాంక్షించారు.

## పలు గణేష్ మండపాల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దర్శనం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 22:





వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పలు గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు. ముందుగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, భక్తులతో ఆమె మాట్లాడి గణేష్ నవరాత్రి వేడుకల వివరాలను తెలుసుకున్నారు. గణనాథుడి ఆశీస్సులతో జగిత్యాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొల్లరపు స్వప్న గిరిధర్, బొలుసాని శ్రీనివాస్ స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# వరంగల్ విమానాశ్రయానికి చందుపట్ల జంగారెడ్డి పేరు పెట్టాలి

-సృష్టించిన బీజేపీ నేతకు నివాళిగా పేరు పెట్టాలని డిమాండ్..

-మొగుళ్లపల్లి బీజేపీ మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:
(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 22

వరంగల్ జిల్లా మామునూర్ లో ఏర్పాటవుతున్న విమానాశ్రయానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ, బీజేపీ అగ్రనేత చందుపట్ల జంగారెడ్డి పేరు పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల బీజేపీ అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ కేవలం రెండు ఎంపీ స్థానాలను మాత్రమే గెలిచిన తరుణంలో, అందులో ఒక స్థానం తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లా నుండే గెలవడం, ఆ ఘనత చందుపట్ల జంగారెడ్డి గారిది కావడం చరిత్రలో విశేషమని కొనియాడారు. పార్టీకి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ జెండాను భుజాన మోసి, హనుమకొండ పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి వరంగల్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి అని అన్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధుల విషయంలో కానీ, అభివృద్ధి విషయంలో కానీ ఎక్కడా వెనకాడకుండా వరంగల్ విమానాశ్రయ పనులను వేగవంతంగా పూర్తి చేస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వరంగల్ ఎయిర్ పోర్ట్ కు అన్ని అనుమతులు, నిధులు మంజూరు చేసి శరవేగంగా పనులు జరిపిస్తోందని, త్వరలోనే విమానాశ్రయం ప్రజలకు అందుబాటులోకి రానుందని ఆయన అన్నారు. కాబట్టి బీజేపీ పార్టీకి పునాది వేసిన, పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన చందుపట్ల జంగారెడ్డి గారి



పేరును మామునూర్ విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయనకు సముచిత గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, ఇది ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరి కోరిక అని మోరే వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చిన్నారుల ప్రాణాలు ప్రభుత్వ హత్యలే

-చిన్నారుల మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి
-రిమ్స్‌లో అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
-అగ్నిప్రమాదంలో గాయపడి సురక్ష ఆసుపత్రిలో లిచికిత్స పొందుతున్న చిన్నారులను పరిశీలించిన ఎమ్మెల్యే
-ప్రాణం పోయాల్సిన ఆసుపత్రిలోనే ప్రాణాలు పోతున్నాయి
-ఆసుపత్రిలో పర్యవేక్షణ కరువైంది
-3 ఏండ్లు గడిచిన ప్రభుత్వం రిమ్స్ ఆసుపత్రికి ఒక్క రూపాయి కేటాయించలేదు
-చిన్నారుల వార్డులో అగ్నిప్రమాదం బాధాకరం



ఉమ్మడిఆదిలాబాద్‌బ్యూరోసెప్టెంబర్22 (తెలంగాణ పత్రిక)

సోమవారం రాత్రి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో బాధితులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న పరామర్శించారు. ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చికిత్స పొందుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులను కలిసి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదంలో ఇచ్చోడ కి చెందిన శిశువు మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు భరోసాతో రిమ్స్ ఆసుపత్రికి వస్తారని, కానీ ప్రాణం పోయాల్సిన ఆసుపత్రిలోనే ప్రాణాలు పోతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే చిన్నారుల ప్రాణాలు పోయాయని అన్నారు. 3 ఏండ్లు గడిచిన రిమ్స్ ఆసుపత్రిని కనీసం మంత్రులు, అధికారులు సందర్శించకపోవడం సిగ్గు చేటన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించలేకపోతున్న ప్రభుత్వం తక్షణమే బాధితులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రవేటు ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జోగు రామన్న పరిశీలించారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యతారాహిత్యంగా ఉన్న అధికారులు, సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన చిన్నారులకు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడి చికిత్స పొందుతున్న చిన్నారుల పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆసుపత్రుల్లో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో మిగిలిన సీట్ల భర్తీకి ప్రత్యక్ష ప్రవేశాలు

జగిత్యాల పట్టణం, తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 22.




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ప్రత్యక్ష ప్రవేశాలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు నిర్ణీత తేదీల్లో ఒరిజినల్ ధ్రువపత్రాలతో కళాశాలకు స్వయంగా హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కళాశాలలో మిగిలి ఉన్న సీట్ల వివరాలను సెప్టెంబర్ 23న నోటీసు బోర్డు, కళాశాల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. సాధారణ కోర్సులకు సెప్టెంబర్ 24, 25 తేదీల్లో, స్వయం ఆర్థిక, పునర్వ్యవస్థీకృత కోర్సులకు సెప్టెంబర్ 28, 29 తేదీల్లో ప్రత్యక్ష ప్రవేశాలు నిర్వహించనున్నారు. ప్రత్యక్ష ప్రవేశం పొందిన విద్యార్థినులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం వర్తించదని తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన కోసం విద్యార్థినులు తప్పనిసరిగా స్వయంగా కళాశాలకు హాజరు కావాలి. ఇప్పటికే ఇతర కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థినులు ఈ ప్రవేశాలకు అర్హులు కారు. ప్రవేశాల్లో స్థానిక విద్యార్థినులకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ప్రవేశం కోసం కళాశాలలో రూ.425 నమోదు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

**తీసుకురావాల్సిన ధ్రువపత్రాలు.**

విద్యార్థినులు కింది ధ్రువపత్రాల అసలు ప్రతులతో పాటు ఒక జత నకలు ప్రతులు తీసుకురావాలి.పదో తరగతి మార్కుల పట్టిక,ఇంటర్మీడియట్ మార్కుల పట్టిక,బదిలీ ధ్రువపత్రం,అసలు అధ్యయన ధ్రువపత్రాలు,కుల ధ్రువపత్రం,ఆదాయ ధ్రువపత్రం,నివాస ధ్రువపత్రం,వంతెన కోర్సు ధ్రువపత్రం,మిగిలిన సీట్ల వివరాలు,ప్రవేశాలకు సంబంధించిన ఇతర సమాచారం కోసం విద్యార్థినులు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని సూచించారు.

## గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకటేశం, దేవేందర్

పాలకుర్తి, సెప్టెంబర్ 22(తెలంగాణ పత్రిక):




తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జనగామ జిల్లా పాలకుర్తి మండల శాఖకు సంబంధించి 2026--28 సంవత్సరాలకు పాలకుర్తి మండల శాఖ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా డాక్టర్ కందికట్ల వెంకటేశం ,ప్రధాన కార్యదర్శిగా దేవేందర్ ఎన్నికయ్యారు. అలాగే డీసీ లుగా పి. రమేష్ ,కె. అనిత ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన నర్సయ్య తెలిపారు. పాలకుర్తి మండల పరిధిలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయు లు ఎన్నికల ప్రక్రియలో పాల్గొని తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. మొత్తం 11 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల ప్రక్రియను ఎలక్షన్ అబ్జర్వర్ పి. శోభారాణి పర్యవేక్షించగా, ఎలక్షన్ ఆఫీసర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించబడ్డాయి. కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు వెంకటేశం మాట్లాడుతూ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల సమస్యలు, విద్యా రంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం తదితర అంశాలపై సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగుతూ, ఉపాధ్యాయుల హక్కులు సమస్యల సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

# గణేష్ నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

- కటాక్షపూర్ చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

ఆత్మకూరు: సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):



గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ఆత్మకూరు మండల అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. మంగళవారం తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సీఐ బాబులాల్, పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు మండలంలోని కటాక్షపూర్ చెరువు వద్ద నిమజ్జనానికి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారులు, వాహనాల రాకపోకలు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అధికారులు పరిశీలన చేశారు. నిమజ్జన సమయంలో గణేష్ విగ్రహాలను సురక్షితంగా చెరువులోకి తరలించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే నిమజ్జన కార్యక్రమం సందర్భంగా పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు.

## చేపనారు నేరుగా మత్స్యకారులకే అందించాలి



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 22

మండలంలోని పోరండ్ల గ్రామంలో రెడ్డి సంఘం, గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గంగపుత్రుల సంఘం సభ్యులు తమ సమస్యలను జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ చేపనారును దళారుల ద్వారా కాకుండా మత్స్య సహకార సంఘాలకు నేరుగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.చేపనారు సకాలంలో అందకపోవడం వల్ల మత్స్యకారులు ఆశించిన స్థాయిలో ఆర్థిక ప్రయోజనం పొందలేకపోతున్నారని అన్నారు. చెరువు విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకుని, అందుకు అనుగుణంగా చేపనారు కొనుగోలుకు మత్స్యకారులకు నేరుగా ఆర్థిక సహాయం అందిస్తే వారు సకాలంలో నారు కొనుగోలు చేసి చేపల పెంపకం చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మత్స్యకారుల వృత్తిని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నేరుగా సహాయం అందించాలని జీవన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉండే లెక్కింపు



నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ కాల్వ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ కాల్వ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ఉండి లెక్కింపును మంగళవారం రోజు ఈవో బాపిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. శ్రావణమాసా అనంతరం చేపట్టిన ఈ లెక్కింపులో ఆదాయం 5,53,490 సమకూరినట్లు వివరించారు. మిశ్రమ వెండి బంగారం ను లెక్కింపు చేపట్టకుండా యధావిధిగా ఉంచారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ అంగూర్ మహేందర్, గ్రామ సర్పంచి రోజా సుధాకర్, ఉపసర్పంచ్ హరికృష్ణ ,గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సాయందర్ మహేష్ సాయేందర్, లస్మయ్య, జూనియర్ అసిస్టెంట్ మాధవరావు అర్చకులు శ్రీను రాము వెంకటేష్ నిర్మల్ సాయి సేవా సమితి మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు. దీనికి దిలావర్పూర్ ఎస్సై రవీందర్ భద్రతను సిబ్బంది కల్పించారు.

## శ్రీ అక్షర లో ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం



ముధోల్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాల ఆవరణలో మంగళవారం ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు) అనే నినాదంతో మొక్కను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ ఐసిఐసి బ్యాంక్ మేనేజర్ సంతోష్ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేందుకు మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పాఠశాల డైరెక్టర్ జారికోట్ సుభాష్ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయికుమార్, అకాడమీ ఇంచార్జ్ మధు షిండే, సంతోష్, మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 3 కోట్ల 69 లక్షలతో కప్పర్ల విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

-ఎమ్మెల్యే అనిల్ జాదవ్
-అనిల్ జాదవ్ ప్రతిపాదనతో మంజూరు చేస్తూ జీవో విడుదల
-తాంసి మండల రైతుల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక చొరవతో సబ్ స్టేషన్ ఏర్పాటు
-వోల్టేజ్ సమస్యకు చెక్ పెట్టిన ఎమ్మెల్యే

మోడీ ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)

తాంసి మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన కప్పర్లతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు నిరంతరం విద్యుత్ సమస్యలు పోతేట్టడంతో కప్పర్ల గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే స్పందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కప్పర్ల



గ్రామంలో కచ్చితంగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని విన్నవించారు, ఈరోజు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రతిపాదనకు స్పందించిన ప్రభుత్వం కప్పర్ల గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3 కోట్ల 69 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్‌జీఎఫ్ అండర్--19 బాలికల కబడ్డీ టోర్నమెంట్--కమ్--సెలక్షన్స్ విజయవంతం

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 22





ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ఎస్‌జీఎఫ్ అండర్--19 జూనియర్ కళాశాలల బాలికల కబడ్డీ టోర్నమెంట్--కమ్--సెలక్షన్స్ మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం, కరీంనగర్‌లో విజయవంతంగా నిర్వహించారు. పోటీల్లో ప్రథమ స్థానం ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల జట్టు, కరీంనగర్, ద్వితీయ స్థానం తెలంగాణ గురుకుల మోడల్ జూనియర్ కళాశాల, తిమ్మాపూర్ జట్లు సాధించాయి. ఈ సందర్భంగా శాన్వి జూనియర్ కళాశాలల చైర్మన్ శ్రీ ఎర్రంశెట్టి మునిందర్, డీవైఎస్‌ఓ శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ పి. రాజబాబు క్రీడాకారిణులను పరిచయం చేసుకుని, వారి ప్రతిభను అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీ ఎర్రంశెట్టి మునిందర్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎస్‌జీఎఫ్ అండర్--19 జూనియర్ కళాశాలల కార్యదర్శి ఎల్. బన్సిలాల్ మాట్లాడుతూ, టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు అశోక్, విష్ణువర్ధన్, రాజశేఖర్ భానోత్ రాజు, నరేష్, చందు, పద్మ, శ్రీనివాస్, నాగరాజు, అజయ్, శ్రీవిద్య, విజయ్, శైలజ, వరలక్ష్మి, నూనె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ రిమ్స్ లో ముగ్గురు పసికందుల మృతి పై విచారం వ్యక్తం చేసిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

-రిమ్స్ ఘటనపై ప్రభుత్వం తక్షణమే కమిటీ వేసి, సమగ్ర విచారణ జరపాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)



అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు పసికందు కుటుంబాలకు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు ఆదిలాబాద్ రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు పసికందులు ప్రాణాలు కోల్పోవడం ఈ విషాద ఘటనపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులు పేద మధ్య తరగతి ప్రజలకు ప్రాణదారంగా ఉండాలని ప్రభుత్వం మరియు సిబ్బంది నిర్లక్ష్యంతో ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే కమిటీ వేసి న్యాయవిచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురు పసికందు కుటుంబాలకు ఎలేటి మహేశ్వర్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ప్రమాదంలో మరణించిన ముగ్గురు కుటుంబాలను ఒక్కొక్కరికి రూ. 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంబరాన్నంటిన పుట్టినరోజు సంబరం

-బీజేఎల్పీ నేత,నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు




నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులు తీరిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు నిర్మల్: బీజేపీ శాసనసభ పక్ష నేత,నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నిర్మల్‌లో అంబరాన్నంటాయి. మహేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్ర నాయకులతో పాటు జిల్లా నలుమూలల నుంచి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, విద్యార్థులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో మరింతగా ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు భారీగా ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావడంతో నిర్మల్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

# నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల సమీక్ష సమావేశం

-మూడు ప్రాంతాలను గుర్తించిన అధికారులు

వెంకటాపురం.(నూగురు)సెప్టెంబర్ 22 :తెలంగాణ పత్రిక




వెంకటాపురం మండలంలో మంగళవారం వెంకటాపురం మండల అధికారులు వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని కి పలు శాఖల అధికారులు మూడు ప్రాంతాలను గుర్తించారు. వెంకటాపురం మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి సంజీవరావు అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో నిమజ్జన ఏర్పాట్లపై అధికారులు చర్చించారు. బోధపురం. జిన్నల వాగు. రామచంద్రాపురం. పుష్కర ఘాటు బల్లకట్టు వాగు ఈ ప్రాంతాలను నిర్ణయించారు. భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు ఈ మూడు ప్రాంతాలలోనే నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల వద్ద తాగునీరు విద్యుత్తు లైటింగ్ పారిశుద్ధ్యం భార్యకేడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని పలు అధికారులకు సూచించారు. ప్రజల రద్దీ ఇసుక లారీల ట్రాఫిక్కును దృష్టిలో ఉంచుకొని భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనం పూర్తి అయ్యేవరకు అధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ పర్యవేక్షణలో వెంకటాపురం సిఐ. ముత్యం రమేష్. ఎస్సై తిరుపతిరావు. సిబ్బందితో నిమజ్జన ప్రాంతాలను పరిశీలించారు. సమావేశంలో వెంకటాపురం తాసిల్దార్ వేణుగోపాల్ . ఎంపీ ఓ. బొగ్గ నారాయణ. ఎస్సై తిరుపతి రెడ్డి. గ్రామ పంచాయతీ కార్యదర్శులు. ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాన పంటల్లో వ్యాధి నిర్ధారణ క్షేత్ర పర్యటనలు నిర్వహించిన శాస్త్రవేత్తల బృందం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 22



తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టి ఆర్ వి కే ) జయశంకర్ భూపాలపల్లి ఆధ్వర్యంలో జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో పత్తి, వరి, కంది, పసుపు మరియు మిరప పంటల్లో వ్యాధి నిర్ధారణ క్షేత్ర పర్యటనలు శాస్త్రవేత్తల బృందం నిర్వహిం‍చారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితిని పరిశీలించారు. వివిధ పంటల్లో పురుగులు, తెగుళ్లు, పోషక లోపాలు మరియు ఇతర సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి నివారణకు శాస్త్రీయ సూచనలు అందించారు. రైతులు పంటలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన యాజమాన్య చర్యలు చేపట్టాలని సూచించారు. పత్తి పంటలో రసంపీల్చే పురుగుల యాజమాన్యానికి సల్ఫాక్సాఫ్లోర్ ఏ 0.5 మి.లీ./లీటరు లేదా అఫిడోపైరోపెన్ ఏ 2 మి.లీ./లీటరు లేదా స్పైరోటెట్రామాట్ ం ఇమిడాక్లోప్రిడ్ ఏ 1 మి.లీ./లీటరు ం వేపనూనె (1500 ppm) ఏ 5 మి.లీ./లీటరు చొప్పున అవసరాన్ని బట్టి పిచికారీ చేయాలని సూచించారు. రసంపీల్చే పురుగుల పర్యవేక్షణ కోసం ఎకరాకు 12 చొప్పున నీలం మరియు తెలుపు స్టిక్కీ ట్రాప్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే పింక్ బోల్‌వార్మ్ (గులాబీ రంగు కాయతొలుచు పురుగు) నివారణకు ఎకరాకు 4--5 లింగకర్షక బుట్టలు ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని పర్యవేక్షించాలని సూచించారు. అవసరాన్ని బట్టి ఎమామెక్టిన్ బెంజోయేట్ ఏ 0.4 గ్రా./లీటరు ం వేపనూనె లేదా ఫ్లూబెండియామైడ్ ఏ 0.2 మి.లీ./లీటరు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ ఏ 0.3 మి.లీ./లీటరు చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. వరి పంటలో మోగి పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ ఏ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. కంది పంటలో ఆకుముడత పురుగు (Leaf Webber) నివారణకు ప్రొఫెనోఫాస్ ఏ 2.0 మి.లీ./లీటరు ం వేపనూనె ఏ 5 మి.లీ./లీటరు నీటికి లేదా ఏసిఫేట్‌ను సిఫార్సు చేసిన మోతాదులో ఉపయోగించాలని సూచించారు. అదే విధంగా పసుపు పంటలో రైజోమ్ ఫ్లై (దుంప ఈగ) నివారణకు కార్బోఫ్యూరాన్ ఏ ఎకరాకు 10 కిలోలు చొప్పున సిఫార్సు చేసిన విధంగా వినియోగించాలని సూచించారు. అదేవిధంగా మిరప పంటలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలకు అనుగుణంగా సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులు పాటించాలని, అవసరాన్ని బట్టి తగిన పురుగు, తెగులు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. రైతులు పురుగు, తెగుళ్ల ఉధృతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పురుగుమందులను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే మరియు అవసరమైనప్పుడు మాత్రమే వినియోగించాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, జయశంకర్ భూపాలపల్లి కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మరియు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ శాస్త్రవేత్తలు డా. పద్మజ, డా. వీరన్న మరియు డా. క్రాంతికుమార్,మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీ. సురేందర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# నేడే వినాయకుని నిమజ్జనం

-మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల బ్రిడ్జి వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్ఐ ముప్పు సురేష్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

( తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 22



వినాయకుని నవరాత్రుల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ప్రజలందరూ భక్తి, శ్రద్దలతో వినాయకుని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాగా బుధవారం వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎస్ఐ ముప్పు సురేష్ మొగుళ్లపల్లి-ముల్కలపల్లి గ్రామాల మధ్యన ఉన్న బ్రిడ్జి వద్ద నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు, ప్రజలకు పలు సూచనలను చేశారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా డీజేల్ పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి గొడవలకు తావులేకుండా వినాయకుని నిమజ్జనం చేసుకోవాలన్నారు. నిమజ్జనం చేసే సందర్భంగా చిన్న పిల్లలు వాగులోకి దిగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# సంప్రదాయ పద్ధతిలో గణపయ్య నిమజ్జనం.. ఎడ్లబండిపై ఘన ఊరేగింపు

బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:



బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలు, సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఎడ్లబండిపై గణనాథుడి ఊరేగింపు గ్రామీణ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు, గణపతి నామస్మరణతో శోభాయాత్రను కొనసాగించారు. నిమజ్జన శోభాయాత్రలో అడుగుల భజన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. భజనలో పాల్గొన్న భక్తులు అడుగులకు అనుగుణంగా భక్తి గీతాలు ఆలపిస్తూ గణనాథుడిని స్మరించారు. భక్తి కార్యక్రమంతో పాటు ప్రజల్లో మంచి ఆలోచనలు, మంచి నడవడి, ఐక్యత, సేవాభావం పెంపొందించాలనే సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరూ ముందుగా తమలో మార్పును ప్రారంభిస్తే కుటుంబంలో, గ్రామంలో, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని తెలిపారు. యువత మంచి మార్గంలో నడుస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని భజన ద్వారా సందేశం ఇచ్చారు. పెద్దలను గౌరవించడం, చిన్నలను ఆప్యాయంగా చూడటం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండటం వంటి మంచి విలువలను పాటించాలని సూచించారు. పండుగలు కేవలం ఆచారాలకు పరిమితం కాకుండా ప్రజల్లో ఐక్యత, సామాజిక బాధ్యత, మానవతా విలువలను పెంపొందించేలా ఉండాలనే భావనను వ్యక్తం చేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. నిమజ్జనానికి ముందు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. అనంతరం ఎడ్లబండిపై గణపయ్యను నిమజ్జనానికి తరలించారు. శోభాయాత్రలో మహిళలు, యువత, చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా అంటూ భక్తులు నినాదాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. సంప్రదాయ ఎడ్లబండిపై సాగిన ఊరేగింపు, అడుగుల భజనతో పాటు భక్తుల నామస్మరణతో చౌదర్‌పల్లిలో నిమజ్జన కార్యక్రమం సందడిగా సాగింది. చివరగా భక్తిశ్రద్ధలతో గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# చింతల చెరువు బఫర్‌జోన్‌లో నిర్మాణాలపై ఆరోపణలు

**-అనుమతులు, నిబంధనలపై అధికారుల పరిశీలనకు స్థానికుల విజ్ఞప్తి**

కొత్తగూడెం, సెప్టెంబర్ 22 (పత్రిక):
చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలోని చింతల చెరువు పరిసర ప్రాంతంలో జరుగుతున్న పలు నిర్మాణాలపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చెరువు పరిధి, బఫర్‌జోన్, నిర్మాణ అనుమతులు, భవన నిర్మాణ నిబంధనలకు సంబంధించి అధికారులు సమగ్రంగా పరిశీలించాలని వారు కోరుతున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం.. కొన్ని నిర్మాణాల్లో సెల్లార్లు, బహుళ అంతస్తులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ సంబంధిత అనుమతులు ఉన్నాయా? లేదా? అనే అంశంపై స్పష్టత లేదని చెబుతున్నారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లయితే వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




**-అధికారిక రికార్డులతో స్పష్టత అవసరం**

చెరువు పరిధి, నీటి వనరుల రక్షణ నిబంధనలు, నిర్మాణ అనుమతులు, భవన ప్రణాళికలు తదితర అంశాలపై సంబంధిత శాఖలు స్థల పరిశీలన చేసి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా నిర్మాణాలకు జారీ చేసిన అనుమతులు, అనుమతించిన అంతస్తుల సంఖ్య, నిర్మాణం ఉన్న ప్రాంతం బఫర్‌జోన్‌లోకి వస్తుందా? అనే విషయాలను అధికారిక రికార్డుల ఆధారంగా నిర్ధారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

**-పాలకవర్గాలపై ప్రశ్నలు**

ఈ వ్యవహారంపై గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత మండల అధికారులు స్పందించి నిర్మాణాల అనుమతులు, పన్నుల వివరాలు, భవన ప్రణాళికలు, స్థల పరిస్థితులపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు అధికారికంగా తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# గర్భసంచి ఆపరేషన్‌కు వెళ్లి మహిళ మృతి

**-సాయి సుప్రియ ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన.. వైద్య నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక)
నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝరి (బి) గ్రామానికి చెందిన రుక్మాబాయి (35) కడుపునొప్పితో బాధపడుతూ భైంసా పట్టణంలోని సాయి సుప్రియ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తన భార్య మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రుక్మాబాయికి కడుపునొప్పి తీవ్రంగా ఉండటంతో గత వారం సాయి సుప్రియ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యుడు రజనీకాంత్ పరీక్షలు, స్కానింగ్ నిర్వహించిన అనంతరం గర్భసంచిలో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వైద్యుల సూచన మేరకు కణితిని తొలగించేందుకు ఆపరేషన్ నిర్వహించిన అనంతరం చికిత్స అందించి రెండు రోజుల క్రితం ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

అయితే ఇంటికి వెళ్లిన తర్వాత మళ్లీ కడుపునొప్పి తీవ్రం కావడంతో రుక్మాబాయిని తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు. స్కానింగ్‌లో గర్భసంచిలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో మరోసారి ఆపరేషన్ నిర్వహించినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం. రెండో ఆపరేషన్ అనంతరం ఉదయం వైద్యుడు రోగిని పరిశీలించినప్పుడు మాట్లాడుతున్నారని, కొద్దిసేపటి తర్వాత ఫిట్స్ రావడంతో అత్యవసర చికిత్స అందించినప్పటికీ మృతి చెందినట్లు వైద్యుడు రజనీకాంత్ తెలిపినట్లు



సమాచారం.

**కుటుంబ సభ్యుల ఆరోపణలు**

అయితే వరుసగా రెండుసార్లు ఆపరేషన్ చేయాల్సి రావడం, చికిత్సలో లోపాలు ఉండటం వల్లే రుక్మాబాయి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. వైద్య నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆసుపత్రి ఎదుట రోడ్డుపై ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకుని ఆసుపత్రి వైద్యుడితో మాట్లాడి వివరాలు సేకరించినట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

**రూ.8 లక్షల పరిహారానికి అంగీకారం?**

ఆందోళన నేపథ్యంలో భైంసా డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులతో చర్చలు జరిపినట్లు సమాచారం. మృతురాలి పిల్లల భవిష్యత్ కోసం రూ.8 లక్షలను వారి పేర్లపై డిపాజిట్ చేయడానికి అంగీకరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో ఆందోళనను విరమించి మృతదేహాన్ని అంత్యక్రియల కోసం స్వగ్రామమైన ఝరి (బి)కి తీసుకెళ్లినట్లు తెలిసింది.

**గత ఘటనలపై కూడా విచారణ జరపాలని**




**డిమాండ్**

ఇదిలా ఉండగా, సాయి సుప్రియ ఆసుపత్రిలో గర్భసంచి ఆపరేషన్లకు సంబంధించి గతంలోనూ పలువురు మహిళలు మృతి చెందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ధృవీకరించిన వివరాలు వెలువడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన ఇలాంటి ఘటనలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు వైద్య సంఘాల స్థాయిలో రాజీ చర్చలు జరగడం కంటే, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఆరోపణలు, వైద్యుల వివరణ, పోలీసుల దర్యాప్తు, వైద్య ఆరోగ్యశాఖ విచారణలో వెలువడే వాస్తవాల ఆధారంగానే ఘటనకు గల అసలు కారణాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై సమగ్ర వైద్య విచారణ జరిపి నివేదికను బహిరంగంగా వెల్లడించాలని బాధిత కుటుంబం కోరుతోంది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలి






**-ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో భద్రతా చర్యలు వేగవంతం చేయాలి.**
**-డీఆర్ఓ పద్మావతి**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న రోడ్డు ప్రమాదాలు, మృతి చెందిన వారు, గాయపడిన వారి వివరాలతో పాటు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. జనవరి 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు జిల్లాలో మొత్తం 370 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదాల్లో 176 మంది మృతి చెందగా, 23 మంది తీవ్రంగా, 344 మంది స్వల్పంగా గాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో మరింత సమర్థవంతంగా పనిచేయాలని డీఆర్వో పద్మావతి సూచించారు. సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు జిల్లాలో 21 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు. ఈ ప్రమాదాల్లో 12 మంది మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా, 12 మంది స్వల్పంగా గాయపడ్డారు. మరో 17 మంది ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. ఇటీవలి కాలంలో ప్రమాదాల పరిస్థితిని పరిశీలించి, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఆర్వో సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ రోడ్డు భద్రతా చర్యలను తక్షణమే చేపట్టాలని ఆమె ఆదేశించారు. అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్, రిఫ్లెక్టర్లు, వీధి దీపాలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్లపై ఉన్న ప్రమాదకర మలుపులు, కూడళ్లు, ఇతర సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ముఖ్యంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఆర్వో పద్మావతి సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రమాదాలకు కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రత విషయంలో సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాల సంఖ్యను, మృతి, గాయాల సంఖ్యను తగ్గించేలా చర్యలు చేపట్టాలని డీఆర్వో పద్మావతి పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ వెంకన్న బాబు, డీఆర్ఎం బాలాజీ, ఆర్అండ్‌బీ ఈఈ, డీఈఈ, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, రవాణా శాఖ ఏఎంవీఐ, పోలీస్ సీఐ రాజు, మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 29లోపు గ్రామ మండల జిల్లా కమిటీల నిర్మాణం పూర్తి చేస్తాం

**-జగిత్యాల జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ దుమాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం**



జగిత్యాల, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):
జగిత్యాల జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఇంచార్జి ఆరెపల్లి రాహుల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఉన్న 20 మండలాలు 5 మున్సిపాలిటీలు జిల్లా కార్యవర్గాన్ని సెప్టెంబర్ 29 లోపు గ్రామ మండల జిల్లా స్థాయి ఎస్సీ డిపార్ట్మెంట్ కమిటీల నిర్మాణ ప్రక్రియను పూర్తి చెయ్యాలని సూచించారు. జగిత్యాల జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ దుమాల రాజ్ కుమార్ మాట్లాడుతూ కమిటీల నిర్మాణం ద్వారా పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తామని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎస్సీ డిపార్ట్మెంట్‌ను మరింత పటిష్టంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ బోనగిరి నారాయణ నక్క అశోక్ దాసరి సతీష్ బాపూరావు నర్సయ్య సర్పంచ్ ముల్కల శ్రీనివాస్ గిద్దె రామ్ గంగాధర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వక్రతుండాయ.. ధీమాహి

**-సందడిగా అన్నప్రసాద వితరణ**



పాపన్నపేట, సెప్టెంబర్ 22:(తెలంగాణ పత్రిక)
పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో హిందూ సేన గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనాథుని మండపం వద్ద ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం భక్తులకు మహా ప్రసార వితరణ (అన్నదానం) చేపట్టారు. ఈ సందర్భంగా హిందూ సేన గణేష్ మండలి సభ్యులు మాట్లాడుతూ.. గణపతి ఆశీస్సులతో గ్రామంలో ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుగుతున్నాయని, ప్రతి ఏటా భక్తుల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో హిందూసేన గణేష్ మండలి నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణకు నిదర్శనం

**-యూసుఫ్ పేట మెయిన్ రోడ్డు వద్ద మట్టి వినాయకుడి ప్రతిష్ట**

పాపన్నపేట, సెప్టెంబర్ 22:(తెలంగాణ పత్రిక)



పర్యావరణ పరిరక్షణ జల వనరుల సంరక్షణే ధ్యేయంగా మెయిన్ రోడ్డు వద్ద శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి సభ్యులు ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నారు. ప్రకృతి సిద్ధమైన మట్టి వినాయక విగ్రహాన్ని మండపంలో వైభవంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి నిర్వాహకులు మాట్లాడుతూ.. నీటి కాలుష్యాన్ని నివారించడం, చెరువులు జలచరాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత పూజలు పూర్తయ్యాక నిమజ్జనం సులభంగా జరిగి, ప్రకృతికి ఎలాంటి హాని కలగకుండా ఉండేందుకు మేము ఈ మట్టి గణపతిని పూజిస్తున్నాము అని తెలిపారు. మండపనిర్వాహకులు తీసుకున్న ఈ హరిత నిర్ణయాన్ని స్థానిక ప్రజలు భక్తులు విశేషంగా అభినందిస్తున్నారు. భక్తులందరూ ప్లాస్టిక్ రసాయన రంగుల విగ్రహాలను వీడి, పర్యావరణహిత మట్టి గణపతులనే ప్రతిష్టించి ప్రకృతిని కాపాడాలని ఈ సందర్భంగా మండలి సభ్యులు పిలుపునిచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో మండలి నిర్వాహకులు, ప్రజలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

తెలంగాణ పత్రిక



## ఏడుపాయల హుండీ ఆదాయం.49.26 లక్షలు...



పాపన్నపేట, సెప్టెంబర్ 22:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట... ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని ఆలయ హుండీ ఆదాయం 49. లక్షల 26 వేల 228 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మఠం వీరేశం . హుండీ పర్యవేక్షకులు విజయలక్ష్మి వెల్లడించారు.... మంగళవారం నాడు గోకుల్ షెడ్ లో హుండీ లెక్కింపు నిర్వహించగా పాపన్నపేట్ పోలీస్ సిబ్బంది, మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది , శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది... 80 రోజులకు గాను లిహుండీ ఆదాయం 49 లక్షల 26 వేల 228 రూపాయలు ఆదాయం వచ్చింది... మిశ్రమ బంగారం 000.080.000 గ్రాముల , మిశ్రమ వెండి 000.768.000 గ్రాములు వచ్చినట్లు వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో పోలీస్., ఆలయ,, సిబ్బంది శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గజేంద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు వినాయక చవితి ఉత్సవాలు ప్రజలలో భక్తి, ఐక్యత, కోరుకుంటున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు వృద్ధులు యువకులు భక్తులు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## వినాయక మండపంలో ప్రత్యేక పూజలు



తెలంగాణ పత్రిక :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి డివిజన్ లో శ్రీ పోచమ్మ వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి గారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, బాచుపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి మరియు నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తొమ్మిదవ రోజూ ఘనంగా గణనాథుడి పూజలు

-అన్న ప్రసన్న కార్యక్రమాలు

-భక్తిశ్రద్ధలతో వినాయకునికి ప్రత్యేక పూజలు

బొంరాస్‌పేట్ - తెలంగాణ పత్రిక:



మండలం లోతుకుంట తండాలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద తొమ్మిదవ రోజు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే మండపం వద్దకు భక్తులు చేరుకుని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతికి పుష్పాలతో అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించారు. భక్తులు కుటుంబ సమేతంగా మండపానికి చేరుకుని పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ మండపం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఏడో రోజు పూజల సందర్భంగా భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో కూడా పెద్ద సంఖ్యలో భక్తులు మండపం వద్దకు చేరుకుని హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల్లో భక్తిమయ వాతావరణం నెలకొంది. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. భక్తులు క్రమశిక్షణతో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉత్సవాలను కొనసాగించారు.

## కొమరం భీమ్ కాలనీలో గణనాథుని అన్నప్రసాదం.. వైభవంగా నిమజ్జన వేడుకలు







సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు నియోజకవర్గం, సెప్టెంబరు 22,(తెలంగాణ పత్రిక)

విఘ్నాలను తొలగించి భక్తుల జీవితాల్లో శుభాలను నింపే విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ కొమరం భీమ్ కాలనీ రోడ్ నంబర్--2లో భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక సందడితో ఘనంగా ముగిశాయి. శివాజీ యూత్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గణనాథునికి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

**గణనాథుని సేవే మహాభాగ్యం.. భక్తులకు అన్నదానం మహాదానం**

అనే భావనతో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గణనాథుని సన్నిధిలో భక్తితో ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. దీంతో కొమరం భీమ్ కాలనీ మొత్తం భక్తి పారవశ్యంతో, ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.

**భక్తి భావాన్ని చాటిన లడ్డూ వేలంపాట**

గణపతి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన లడ్డూ వేలంపాట భక్తుల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది. గణనాథుని ప్రసాదంగా భావించిన లడ్డూను సురభి వెంకటేశ్వరరావు రూ.45 వేలకు వేలంలో దక్కించుకున్నారు. మరో లడ్డూను నితిన్‌రెడ్డి రూ.42 వేలకు వేలంపాట ద్వారా సొంతం చేసుకున్నారు.

లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం ద్వారా స్వామివారి కృపకు పాత్రులం కావాలన్న భక్తుల విశ్వాసం వేలంపాటలో ప్రతిఫలించింది. అన్నప్రసాద కార్యక్రమం అనంతరం గణనాథుని నిమజ్జన వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పుష్పాలు, విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గణనాథుని ప్రతిమను ప్రతిష్ఠించి భక్తులు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.

**గణపతి బప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా’**

అంటూ భక్తులు చేసిన జయజయధ్వానాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. భక్తిగీతాలు, మంగళవాయిద్యాలు, నృత్యాలతో శోభాయాత్ర ఉత్సాహభరితంగా సాగింది. యువత, మహిళలు, చిన్నారులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. భక్తి.. సేవ.. ఆధ్యాత్మిక చింతనతో తొమ్మిది రోజుల పాటు కొనసాగిన గణపతి నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనంతో విజయవంతంగా ముగిశాయి. గణనాథుని కృపతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన శివాజీ యూత్ సభ్యులను కాలనీ వాసులు అభినందించారు..

## జాతీయ స్థాయి ఫుట్‌బాల్ టోర్నీకి అక్షర ఎంపిక

**-తెలంగాణ జట్టు తరపున జూనియర్ గర్ల్స్ నేషనల్స్‌లో ప్రాతినిధ్యం..**

**-అక్షరకు జర్నలిస్టు నాయకులు, గ్రామస్తుల అభినందనలు..**

నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 22) కల్వకుర్తి:



క్రీడా రంగంలో కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన విద్యార్థిని అక్షర ప్రతిభ చాటుకుంది. తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జూనియర్ గర్ల్స్ నేషనల్స్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని అక్షర ఎంపికైంది.తెలంగాణ జట్టు తరపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం అక్షరకు దక్కడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 25న ఛత్తీస్‌గఢ్‌లో జరగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో అక్షర తెలంగాణ జట్టు తరపున బరిలోకి దిగనుంది.చిన్న వయసులోనే ఫుట్‌బాల్ క్రీడపై ఆసక్తి పెంచుకుని సాధన చేస్తూ వచ్చిన అక్షర జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

**(అక్షరకు ఘన సన్మానం)**

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైన అక్షరను మార్చాల గ్రామానికి చెందిన జర్నలిస్టు నాయకులు యూసుఫ్ బాబా, తస్లీమొద్దీన్, ఆవ గణేష్, అశోక్ గౌడ్, హాసన్, బాలకృష్ణ యాదవ్ తదితరులు అభినందించారు. అక్షరను సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. క్రీడల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత మంది క్రీడాకారులు ఎదిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**గ్రామానికి గర్వకారణం...**

అక్షర జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంతో మార్చాల గ్రామంలో క్రీడాభిమానులు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆనందం నెలకొంది. తెలంగాణ జట్టు తరఫున అక్షర తన ప్రతిభను ప్రదర్శించి మంచి ప్రదర్శన కనబరచాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.జాతీయ స్థాయి వేదికపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించడం పట్ల అక్షర కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అక్షర విజయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందిస్తూ, భవిష్యత్తులో ఫుట్‌బాల్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఎం.ఎల్.ఏ చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్కరించారు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22




స్థానిక ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నిజాం పాలనకాలంలో ఉపాధ్యాయుల ఆత్మగౌరవం, హక్కులు, వేతనాల కోసం 1946 మే 17 న ఏర్పడిన మొట్టమొదటి ఉపాధ్యాయ సంఘం. ఎనిమిది దశాబ్దాలు పూర్తి చేసుకున్న భారతదేశంలోనే తొలి ఉపాధ్యాయ సంఘం. ప్రభుత్వ గుర్తింపుకలి గిన సివిల్ సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో శాశ్వత సభ్యత్వాన్ని కలిగిన సంఘం. ఉపాధ్యాయ సంఘాలకు మాతృ సంఘం, “స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్” ( ఎస్.టి.యు టి.ఎస్ ). మహాకవి కాళోజీ నారాయణరావు లాంటి ఎంతో మంది గొప్ప వ్యక్తులను ఎస్.టి.యు సంఘం పక్షాన శాసనమండలికి ఎన్నిక కావడం చరిత్రలో చిరస్మరణీయ ఘట్టాలు. నాటినుండి నేటివరకు ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ, ఉద్యమిస్తూ ఉపాధ్యాయ సమస్యలను సాధిస్తూ ఎస్.టి.యు టి.ఎస్ .ముందుకు సాగుతోంది. నేడు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల చర్చల పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు డి.ఏ, పి.ఆర్.సి, సి.పి.ఎస్, 317 జి.ఓ , రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి ఇది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని నిరూపించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీచర్స్ యూనియన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఎండి. లాల్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటికెన. వెంకట రమణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు బండి. సుబ్బారావు తదితరులు పాలోన్నారు.

## ఎనిమిది తండాలో SIR హియరింగ్ కార్యక్రమం

బొంరాస్ పేట్ - తెలంగాణ పత్రిక:



ఎనిమిది తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (SIR)లో భాగంగా హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు సంబంధించిన వివరాలు, సమర్పించిన పత్రాలను అధికారులు పరిశీలించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా, ఇతర వివరాల నమోదుకు సంబంధించిన అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దయానంద్ పాల్గొని SIR ప్రక్రియకు సంబంధించిన వివరాలను సిబ్బంది, గ్రామస్తులకు వివరించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించి, ఓటరు వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకునేలా సూచించారు. ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్, ఉప సర్పంచ్ గణేష్, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఖూూ, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఉప సర్పంచ్ గణేష్ కార్యక్రమంలో పాల్గొని హియరింగ్ ప్రక్రియను పరిశీలించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమ పత్రాలను సమర్పిస్తూ అధికారులు అడిగిన వివరాలను తెలియజేశారు. గ్రామంలో SIR ప్రక్రియ సజావుగా జరిగేలా పంచాయతీ సిబ్బంది, సంబంధిత సిబ్బంది అవసరమైన సహకారం అందించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామస్తులు కూడా తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత ప్రక్రియ ద్వారా పూర్తి చేసుకోవాలని సూచించారు.

# చరిత్రను కళ్లారా చూసిన విద్యార్థులు







**-నంగునూరు ఉన్నత పాఠశాల విద్యార్థుల హెరిటేజ్ వాక్**

**-1200 ఏళ్ల నాటి మహావీరుని విగ్రహం**

**-కొత్త రాతియుగం నాటి నూరుడు గుంతల పరిశీలన**

నంగునూరు, సెప్టెంబర్ 22(తెలంగాణ పత్రిక):

విద్యార్థులకు స్థానిక చారిత్రక సంపద, వారసత్వ కట్టడాలు, పురాతన మానవ జీవన ఆనవాళ్లపై అవగాహన కల్పించడంతో పాటు స్థానిక చరిత్ర పరిరక్షణపై చైతన్యం తీసుకు రావాలనే ఉద్దేశంతో సిద్ధిపేట జిల్లా నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలోని పాఠశాల యూత్ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు నంగునూరు గ్రామంలోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించి, అక్కడి పురాతన ఆనవాళ్లను ఆసక్తిగా పరిశీలించారు.

**1200 ఏళ్ల నాటి మహావీరుని విగ్రహం పరిశీలన**

హెరిటేజ్ వాక్‌లో భాగంగా విద్యార్థులు నంగునూరు గ్రామంలోని జోకిరమ్మ బండపై ఉన్న సుమారు 1200 సంవత్సరాల నాటి వర్ధమాన మహావీరుని విగ్రహాన్ని పరిశీలించారు. బండపై చెక్కిన ఈ పురాతన విగ్రహం స్థానిక చరిత్ర, సంస్కృతి, మతపరమైన వారసత్వానికి సంబంధించిన ముఖ్యమైన చారిత్రక ఆనవాళ్లలో ఒకటిగా విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా చరిత్ర పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ విద్యార్థులకు మహావీరుని విగ్రహం ప్రత్యేకత, శిల్పకళా విశేషాలు, దాని చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. పురాతన చారిత్రక ప్రదేశాలను కేవలం సందర్శించడం మాత్రమే కాకుండా వాటి వెనుక ఉన్న చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరాన్ని ఆయన విద్యార్థులకు వివరించారు.

**కొత్త రాతియుగం నాటి నూరుడు గుంతలు**

జోకిరమ్మ బండపై కనిపించే పురాతన గ్రూవ్స్(నూరుడు గుంతలు)ను కూడా విద్యార్థులు పరిశీలించారు. కొత్త రాతియుగంలో మానవులు రాతి పనిముట్లు, ముఖ్యంగా రాతి గొడ్డళ్లను పదును పెట్టేందుకు బండరాళ్లను ఉపయోగించడం వల్ల ఏర్పడిన ఆనవాళ్లుగా వీటిని విద్యార్థులకు వివరించారు. వేల సంవత్సరాల కిందట ఈ ప్రాంతంలో మానవుల జీవన విధానానికి సంబంధించిన ఆనవాళ్లు ఇప్పటికీ కనిపించడం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. పుస్తకాలలో చదివే చరిత్రను ప్రత్యక్షంగా ప్రదేశాలను సందర్శించడం ద్వారా అర్థం చేసుకోవడం వల్ల చరిత్రపై మరింత ఆసక్తి పెరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.

**చరిత్ర ఆనవాళ్లను పరిరక్షించాలి**

మాట్లాడుతూ స్థానికులకు తమ ప్రాంత చరిత్ర, వారసత్వ సంపదపై అవగాహన లేకపోతే విలువైన చారిత్రక ఆనవాళ్లు కాలక్రమంలో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని చరిత్ర పరిశోధకుడు కొలిపాక శ్రీనివాస్ అన్నారు. జోకిరమ్మ బండపై ఉన్న మహావీరుని విగ్రహం, పురాతన నూరుడు గుంతలు వంటి చారిత్రక ఆధారాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. స్థానిక చరిత్రను తెలుసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మన ప్రాంత ప్రాచీనతను అందించ వచ్చని చెప్పారు. ఇలాంటి వారసత్వ ప్రదేశాలను విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా చరిత్ర పరిరక్షణ పట్ల వారిలో బాధ్యత పెరుగుతుందని ఆయన వివరిం చారు.

**రామాలయ సందర్శన**

హెరిటేజ్ వాక్‌లో భాగంగా విద్యార్థులు స్థానిక రామాలయాన్ని కూడా సందర్శించారు. ఆలయ నిర్మాణం, చారిత్రక నేపథ్యం, స్థానిక ప్రజలతో దాని అనుబంధం తదితర అంశాలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలను ఒకే కార్యక్రమంలో సందర్శించడం ద్వారా విద్యార్థులకు తమ ప్రాంత వారసత్వంపై సమగ్ర అవగాహన ఏర్పడింది.

**చరిత్రతో పర్యాటక అభివృద్ధి**

విద్యార్థులకు చరిత్రపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పాఠశాల యూత్ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ ఎర్రన్నగారి రాంగోపాల్ రెడ్డి అన్నారు. నంగునూరు ప్రాంతంలో ఎన్నో చారిత్రక, సాంస్కృతిక విశేషాలు ఉన్నాయని తెలిపారు. వాటిని గుర్తించి పరిరక్షించడంతో పాటు ప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక చారిత్రక ప్రదేశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవడంతో పాటు వాటి విశిష్టతను ఇతరులకు తెలియజేయాలని సూచించారు. స్థానిక వారసత్వ సంపదను సక్రమంగా సంరక్షిస్తే స్థానిక టూరిజం అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

**ఆసక్తిగా పరిశీలించిన విద్యార్థులు**

హెరిటేజ్ వాక్ సందర్భంగా విద్యార్థులు చారిత్రక ప్రదేశాలను ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. పుస్తకాలలో చదివిన పురాతన చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లను ప్రత్యక్షంగా చూడటంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. మహావీరుని విగ్రహం, నూరుడు గుంతలు, రామాలయం తదితర ప్రదేశాల గురించి ప్రశ్నలు అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గిరి తిరుపతి, వంశీకృష్ణ, మండల గణేశ్, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక చరిత్రను తెలుసుకోవడం.. వారసత్వాన్ని పరిరక్షించడం.. భవిష్యత్ తరాలకు అందించడం అనే సందేశంతో నిర్వహించిన ఈ హెరిటేజ్ వాక్ విద్యార్థుల్లో చారిత్రక స్పృహను పెంపొందించడమే కాకుండా నంగునూరు ప్రాంతంలోని అపురూపమైన వారసత్వ సంపదను వెలుగులోకి తీసుకువచ్చే కార్యక్రమంగా నిలిచింది.

# సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన అభిలాష్ గౌడ్‌కు కలెక్టర్ అభినందనలు



కామారెడ్డి ,సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పాండిచ్చేరిలో సెప్టెంబర్ 16, 2026న నిర్వహించిన 37వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్--2026లో అండర్--16 బాలుర లాంగ్ జంప్ విభాగంలో కామారెడ్డి మైనార్టీ పాఠశాల పూర్వ విద్యార్థి ఏ. అభిలాష్ గౌడ్ రజత పతకం సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అభిలాష్ గౌడ్‌ను అభినందించి సన్మానించారు. క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థి క్రీడా ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో డైట్ మరియు స్పోర్ట్స్ మెటీరియల్ కోసం రూ.20,000 అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారం అందించాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, డీవైఎస్ఓ వెంకటేశ్వర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మైనార్టీ ఆర్ఎల్‌సీ ఎం.ఏ. బషీర్, కామారెడ్డి జిల్లా డీఎండబ్ల్యూఓ ఎం. శశికుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ సి. నాగరాజు చారి, పాఠశాల ఎస్ఎల్‌సీ భరత్, పీఈటీ మనోజ్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ టి. శివ గౌడ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పిడుగు పడి రైతు మృతి. కొలానూర్. గ్రామంలో విషాదం

తెలంగాణ పత్రిక ఓదెల సెప్టెంబర్ 22.



ఓదెల. మండలం లోని కొలనూరు గ్రామంలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షం, ఉరుములు, మెరుపుల మధ్య పొలంలో ఉన్న రైతు జంగా సుధాకర్‌రెడ్డి (65) పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వర్షం సమయంలో చెట్టు కింద ఉన్న ఆయనపై పిడుగు పడినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈప్పటిదాకా. అందరితో కలివిడిగా తిరిగి అందరితో మాట్లాడిన వ్యక్తి ఒకేసారి మృత్యువాత పడడంతో గ్రామంలో ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# సిరిసిల్లలో 30న భారీ బహిరంగ సభ

**-లక్ష మందితో సీఎం రేవంత్ రెడ్డి సభ**

**-కేటీఆర్ రాజకీయ పతనం 30 నుండే ప్రారంభం**

**-విప్ ఆది శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు**

**-సిరిసిల్లలో సీఎం సభకు భారీ ఏర్పాట్లు**

**-సభా స్థలం పరిశీలించిన విప్ ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్,22, తెలంగాణ పత్రిక.





సెప్టెంబర్ 30న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను లక్ష మందితో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం సిరిసిల్లలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సన్నాహక సమావేశానికి ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సీఎం రేవంత్‌రెడ్డి సభ సిరిసిల్లలో ఉందన్న ప్రకటనతో బీఆర్ఎస్‌లో ఆందోళన మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. కేటీఆర్ రాజకీయ పతనం సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమవుతుందని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల చేనేత రంగం, వేములవాడ రాజన్న ఆలయం, సాగునీటి ప్రాజెక్టులు, జిల్లా అభివృద్ధికి చేసిన కృషిపై ఆ పార్టీ సమాధానం చెప్పాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేటీఆర్, కేసీఆర్ రాజన్న ఆలయానికి వచ్చి గతంలో ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లోకి వెళ్లాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సభ ద్వారా ప్రజలకు వివరించనున్నట్లు ఆది తెలిపారు. చేనేత రంగానికి గత ప్రభుత్వం వదిలిన బకాయిలను చెల్లించడంతో పాటు కార్మికులకు ఉపాధి కల్పించేలా చీరలు, పాఠశాల యూనిఫామ్‌లకు ఆర్డర్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు.బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి. బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి పెరిగిందని ఆది శ్రీనివాస్ ఆరోపించారు. ఎర్రవల్లి, రంగనాయకసాగర్, జన్వాడ, అజీజ్‌నగర్, మొయినాబాద్ తదితర ప్రాంతాల్లో ఫామ్‌హౌస్‌లకు సంబంధించిన భూముల వ్యవహారాలపై ప్రభుత్వం పరిశీలన జరుపుతోందన్నారు. 22-ఏ జాబితాలో ఉన్న అర్హులైన పేదలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2018-19 కాలంలో ధరణి వ్యవస్థ ద్వారా భూముల బదలాయింపులు జరిగాయని ఆయన ఆరోపిస్తూ, అర్హులైన పేదల భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించేందుకు గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామానికి లక్ష్యాన్ని నిర్దేశించుకుని బస్సుల ఏర్పాట్లు చేయాలని, సామాజిక, రాజకీయ వర్గాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకుల సమన్వయంతో సభను విజయవంతం చేయాలని కోరారు.

**సభా స్థలిని పరిశీలించిన విప్.**

సన్నాహక సమావేశం అనంతరం ఆది శ్రీనివాస్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బి. గీతేతో కలిసి సీఎం సభ నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు. భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు, భద్రత, పార్కింగ్, ట్రాఫిక్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు..

# బొజ్జ గణపయ్యకు రేపే వీడ్కోలు

**-గణేష్ నిమజ్జనం కొరకు మానకొండూరు చెరువు దగ్గర భారీ ఏర్పాట్లు చేస్తున్న కార్పొరేషన్ అధికారులు**

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్లో రేపే గణేష్ నిమజ్జనం ఇందుకొరకు కార్పొరేషన్ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని మేయర్ పిలుపునిచ్చారు జిల్లా కేంద్రంలోని అన్ని గణేష్ మండపాలను పోలీసులు సందర్శించి ఒక్కొక్క వినాయక మండపానికి సీరియల్ నంబరు ఇవ్వడం జరిగినది కరీంనగర్ చుట్టుపక్కల ఉన్న మూడు ప్రాంతాలు మానకొండూరు చెరువు లో దాదాపు 1500 నుంచి 2000 వరకు వినాయకులు, కొత్తపెల్లి చెరువు లో 1000 వినాయకులు, చింతకుంట కాకతీయ కెనాల్ 500 నుంచి 800 వరకు వినాయకులు, నిమజ్జనం చేయడానికి ఈ మూడు ప్రాంతాల్లో ఘనంగా గణేష్ నిమజ్జనం చేయటానికి గౌస్ ఆలం గారు పోలీసులకు మార్గ నిర్దేశములు చేయడం జరిగింది కరీంనగర్ లో ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవడానికి ట్రాఫిక్ పోలీసులకు సూచనలు చేయడం జరిగింది గణేష్ నిమజ్జనం చేసేటప్పుడు చెరువుల దగ్గర ఎలాంటి ప్రమాదం రాకుండా చూసుకోవడానికి గజ ఈతగాలను ఏర్పాటు చేయడం జరిగింది నిమజ్జనం చేయు ప్రాంతాల్లో పోలీసు బలగాలను ఎక్కువ సంఖ్యలో మోహరించాలని చెప్పారు

# విద్యుత్ కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్తు రైతులకు అందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి కోటగిరి యాకాంతం**

పాలకుర్తి/తొర్రూరు తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య:



విద్యుత్ కోతలపై రైతుల ఆందోళన వ్యక్తం చేస్తూ తొర్రూరు మండలంలోని పాత్రికేయ సమావేశంలోకోటగిరి యాకాంతం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో తరచూ విద్యుత్ కోతలు రైతులు లబోదిబో అంటున్నారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తొర్రూరు మండల పరిధిలోని తరచూ విద్యుత్ కోతలు విధించడానికి నిరాశిస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపడతామని అన్నారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తొర్రూరు మండల కార్యదర్శి కోటగిరి యాకాంతం అన్నారు వ్యవసాయ పనులు కీలక దశలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా లో అంతరాయాలు ఏర్పాటుతో పంటలకు సాగునీరు అందకపోవడంతో పొట్టల మీదకు వచ్చిన వారి ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కరెంటు వస్తు పోవడంతో రైతులు పొలం గట్ల పైన కరెంటు కోసం వేచి చూడవలసి వస్తుంది కాబట్టి విద్యుత్ కోతలు లేకుండా రైతులకు నాణ్యమైన విద్యుత్తును ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను వారి డిమాండ్ చేశారు.

# వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణనాథుని మండపంలో ప్రత్యేక పూజలు

**-భక్తులకు అన్నప్రసాద వితరణ చేసిన కోయల్ కార్ మస్తాన్ దంపతులు.మైలారం రాము.**



వేములవాడ, సెప్టెంబర్, 22, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయక మండపం వద్ద ఈ రోజు కోయల్ కార్ సుజాత - మస్తాన్, మైలారం రాము అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించి, వినాయక ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోయల్ కార్ మస్తాన్ మాట్లాడుతూ.వినాయక ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సేవా భావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు.అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.అనంతరం కోయల్ కార్ మస్తాన్, సుజాత మరియు మైలారం రాము కు యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, సెప్టెంబర్ 22 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మండలం నరసన్నపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యాబోధన, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, భోజనం నాణ్యత, యూనిఫాంలు అందుతున్నాయా తదితర అంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని సౌకర్యాలు, సమస్యలపై విద్యార్థులతో కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందంజలో నిలవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని వంటశాల గది, మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో అవసరమైన అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రపోజల్ సిద్ధం చేయడం జరిగిందని, విద్యార్థులకు అవసరమైన పారిశుద్ధ్య సౌకర్యాలు మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల తరగతి గదులు, ప్రాంగణం, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ఎంఈఓ ఎల్లయ్య, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెబ్సీబా రాణి, తహశీల్దార్ హిమబిందు, ఎ పీఓ అన్నపూర్ణ, సర్పంచ్ రవి, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కార్డుల కోసం వయో వృద్ధుల ఎదురు చూపులు

**-ఏడాదిగా నిలిపి వేసిన సంక్షేమ శాఖ, కార్యాలయం చుట్టూ వృద్ధుల ప్రదక్షిణలు**

జగిత్యాల, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

హరి అశోక్ కుమార్ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఆందోళన చెందుతున్నారు. ఏడాది కాలంగా సీనియర్ సిటిజెన్స్ గుర్తింపు కార్డుల జారీని సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ నిలిపి వేయడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలోని వయో వృద్ధులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కు చెందని కొన్ని సంఘాల వారు వయో వృద్ధుల నుంచి రూ. 2 నుంచి 4 వేల వరకు డబ్బులు వసూలు చేసి వారి దరఖాస్తులు సంక్షేమ శాఖకు గంపగుత్తగా అందజేస్తున్నారనే ఫిర్యాదులపై గత రాష్ట్ర సంక్షేమ శాఖ డైరెక్టర్ సీనియర్ సిటిజెన్స్ కార్డుల జారీని నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు.



వాస్తవం గా ఏ వయో వృద్ధుడ యినా సీనియర్ సిటిజెన్స్ గుర్తింపు కార్డు జారీ కోసం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ద్వారానే సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన ప్రభుత్వం జారీ చేసి ఆ దరఖాస్తుల్లో సైతం స్పష్టం చేసింది. సీనియర్ సిటిజెన్స్ కార్డుల ప్రయోజనాలు ఈ కార్డుల వలన ఆయుష్మాన్ భారత్ లో 70 ఏళ్ళు పై బడిన వారికి రూ. 5 లక్షలు భీమా బ్యాంకింగ్ పన్ను మినహాయింపులు వడ్డీ పెంపు విమాన రైలు ప్రయాణం రాయితీలు దేవస్థానాల వద్ద ప్రత్యేక క్యూ వంటి పలు సౌకర్యాలు కోల్పోతున్నారు. సంక్షేమ పథకాల లబ్ధికి కూడా ఈ కార్డులు ఉపయోగపడేవి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వయోవృద్ధుల సంఖ్య 1,10,626 మంది ఉండగా జగిత్యాల జిల్లాలో 1,08,395 మంది రాజన్న సిరిసిల్ల జిల్లాలో 60,724 మంది పెద్దపల్లి జిల్లాలో 87,486 మంది ఉన్నారని వీరిలో 2017 నుంచి దాదాపు 30 శాతం వయో వృద్ధులు పిల్లల నిరాధరణకు గురవుతున్న వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ గుర్తింపు పొందిన తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ వారి ద్వారా10 శాతం సీనియర్ సిటీజనేతర సంఘాల ద్వారా సీనియర్ సిటిజెన్స్ గుర్తింపు కార్డులు పొందియు న్నారని తెలిపారు.

# గులాబీ కోటలో 'రేవంత్' వ్యూహం.. వెయ్యి రోజుల తర్వాత సిరిసిల్లకు సీఎం.. పద్మశాలీలపై కురిపించే వరాలేంటి

తెలంగాణ పత్రిక సిరిసిల్ల

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు తీవ్రమైన ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు వెయ్యి రోజులు గడిచిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారిగా సిరిసిల్ల గడ్డపై అడుగుపెట్టబోతుండటంతో సిరిసిల్లలో మునుపెన్నడూ జరగనంత చర్చ జరుగుతోంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి బలమైన కంచుకోటగా, కేటీఆర్ సొంత నియోజకవర్గంగా ఉన్న సిరిసిల్లలో సీఎం పర్యటన ఖరారు కావడం వెనుక భారీ రాజకీయ వ్యూహమే ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పద్మశాలీల నిరీక్షణ.. రేవంత్ ఇచ్చే భరోసా ఏంటి? సిరిసిల్ల అంటేనే చేనేత, పవర్‌లూమ్ కార్మికుల హబ్. ఇక్కడి జనాభాలో, ఆర్థిక వ్యవస్థలో పద్మశాలీ సామాజిక వర్గం పాత్ర అత్యంత కీలకమైంది. గత కొంతకాలంగా నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్డర్ల కొరత, యార్న్ డిపోల ఏర్పాటు, నేతన్న భరోసా నిధుల విడుదల వంటి



అంశాలపై ఊరూవాడా విస్తృతమైన విశ్లేషణలు సాగుతున్నాయి. ఇప్పుడు సిరిసిల్లకు వస్తున్న రేవంత్ రెడ్డి పద్మశాలీలకు ఏం ప్రకటిస్తారు? గత ప్రభుత్వం కల్పించిన పథకాల కంటే మెరుగైన ఆఫర్లు ఏమైనా ఇస్తారా? బకాయిల విడుదలతో పాటు పవర్‌లూమ్ రంగాన్ని ఆదుకునేందుకు సబ్సిడీ నూలు, నూతన వస్త్ర పాలసీ వంటి భారీ ప్యాకేజీని ప్రకటిస్తారా? అనేది ఇప్పుడు నియోజకవర్గవ్యాప్తంగా ప్రధాన అంశంగా మారింది. వెయ్యి రోజుల తర్వాత రాక.. పక్కా పొలిటికల్ మూవ్! అధికారంలోకి వచ్చిన కొత్తలో కాకుండా, పాలన ప్రారంభమై వెయ్యి రోజులు పూర్తవుతున్న తరుణంలో సిరిసిల్ల సభను ఖరారు చేయడం కాంగ్రెస్ మార్క్ వ్యూహానికి అద్దం పడుతోంది. కేటీఆర్ సొంత అడ్డాలోనే సభ పెట్టి, అక్కడి నుంచే బీఆర్ఎస్ తీరును ఎండగట్టడం ద్వారా గులాబీ కేడర్‌ను మానసికంగా దెబ్బతీయాలనేది కాంగ్రెస్ యోచనగా కనిపిస్తోంది. సభపైనే అందరి దృష్టి: ఒకవైపు కాంగ్రెస్ శ్రేణులు సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని భారీ జనసమీకరణకు సిద్ధమవుతుండగా, మరోవైపు సిరిసిల్ల ప్రజలు, ముఖ్యంగా చేనేత కార్మికులు సీఎం పర్యటనపై కోటి ఆశలు పెట్టుకున్నారు. కేవలం రాజకీయ ఉపన్యాసాలకే పరిమితమవుతారా లేక పద్మశాలీల జీవితాల్లో వెలుగులు నింపేలా వరాల జల్లు కురిపిస్తారా అనేది చూడాలి!

# గులాబీ ముఖ్యుల కట్టడిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఫోకస్ సిరిసిల్ల తర్వాత సిద్దిపేటలోనూ కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్




రాష్ట్రంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కీలక నేతలను, ముఖ్యులను రాజకీయంగా కట్టడి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీకి బలమైన కంచుకోటలుగా ఉన్న నియోజకవర్గాలపై కాంగ్రెస్ అధిష్ఠానం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గులాబీ ముఖ్య నేతల సొంత నియోజకవర్గాల్లోనే భారీ బహిరంగ సభలను నిర్వహించి, అక్కడి నుంచే రాజకీయంగా దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో భారీ సభకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తమవుతుండగా, తదుపరి లక్ష్యంగా సిద్దిపేటను ఎంచుకున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వచ్చే నెల రెండో వారంలో సిద్దిపేటలో కూడా సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.దమాజీ మంత్రి హరీష్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట గడ్డపై సభ పెట్టి, అక్కడి ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు బీఆర్ఎస్ నేతల వైఫల్యాలను ఎండగట్టాలని కాంగ్రెస్ వ్యూహరచన చేస్తోంది. గులాబీ కోటల్లోనే పర్యటించి సీఎం రేవంత్ రెడ్డి నేరుగా సభలు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కేడర్‌లో సరికొత్త ఉత్సాహాన్ని నింపవచ్చని భావిస్తున్నారు. సిరిసిల్ల సభ ముగిసిన వెంటనే సిద్దిపేట పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. బీఆర్ఎస్ ముఖ్య నేతల కట్టడికి సీఎం రేవంత్ రెడ్డి వేస్తున్న ఈ రాజకీయ వ్యూహాలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

# ఘనంగా పోషకాహార వారోత్సవాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావు కాలనీ లోని అంగన్వాడి సెంటర్ లో మంగళవారం రోజున పోషణ మాసం కార్యక్రమంలో 10 మినిట్స్ ప్రోగ్రాం లో భాగంగా పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు ఈపోషణ మాసంలో "మన అంగన్వాడీ మన బాధ్యత" అనే థీమ్ పైన ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రాజేందర్ స్థానిక సర్పంచ్ పిట్ల బాబు ఐసిడిఎస్ సూపర్వైజర్ కలావతి పంచాయతి కార్యదర్శి ఆద్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు పిల్లల యొక్క ఎదుగుదలకు అంచనా వేసి లోపపోషణ ఉన్న పిల్లలకు పలు సూచనలు చేశారు పలువురు మాట్లాడుతూ పిల్లల్లో లోపపోషణ లేకుండా ఉండాలి అంటే గర్భవతిగా ఉన్నప్పుడు తల్లి సమతులాహారం తినాలని ప్రతిరోజు అంగన్వాడికి వచ్చి అదనపు ఆహారం తీసుకోవాలని ఇంటికి ఎట్టి పరిస్థితులలో తీసుకు వెళ్ళవద్దని



అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే ఆహారం పౌష్టికాలతో కూడుకొని ఉంటుందని తెలియ చేయడం జరిగింది ప్రీస్కూల్ పిల్లలని ప్రైవేట్ బడులకు పంపకుండా అంగన్వాడీ సెంటర్లకు పంపినట్లయితే ఐదు సంవత్సరాల పిల్లల్లో 80 శాతం బ్రెయిన్ డెవలప్మెంట్ జరుగుతుందని ఒత్తిడికి గురి చేయకుండా అంగన్వాడీ సెంటర్లలో నేర్పించే ఆటపాటలతో విద్య అందించడం వలన స్కూల్ అనే భయం పోతుంది అందరూ కలిసి పిల్లలు సరదాగా ఆడుతూ పాడుతూ గడుపుతారు కావున అంగన్వాడీలకే మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను పంపాలని కోరారు అలాగే ప్రతి మంగళవారం అన్ని అంగన్వాడి సెంటర్లలో టెన్ మినిట్స్ ప్రోగ్రాం చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు కావున ప్రతి మంగళవారం మండల అధికారులతో పాటుగా ఆ గ్రామాలకు సంబంధించిన సర్పంచులు పంచాయతీ సెక్రటరీల కలిసి ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నందున అంగన్వాడి సెంటర్లలో మౌలిక వసతులు అనగా ఫ్యాను లైట్ త్రాగునీటి సౌకర్యం ఇతరత్రా అన్ని సక్రమంగా ఉన్నాయా లేవా? ఎంపిఓ అడిగి తెలుసుకున్నారు అంగన్వాడి సెంటర్ కి వాటర్ సప్లై పిట్ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్లబాబు ఎంపిఓ వార్డు సభ్యులు ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి, ప్రైమరీ స్కూల్ టీచర్, పంచాయతీ సెక్రెటరీ సురేశ్ ఏఎన్ఎం రాణి అంగన్వాడి టీచర్ సిద్దేశ్వరి, ఆశాలు సుమలత,జ్యోతి,అధిక సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మత్తు పదార్థాల నిర్మూలనకు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ,సెప్టెంబర్ 22 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి మత్తు పదార్థాల నిర్మూలన కమిటీ నెలవారీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, అక్రమ రవాణా నివారణ, తనిఖీలు, దాడులు, ప్రజలకు మరియు విద్యార్థులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై సమీక్షించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు, దాడులను నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనుమానాస్పద ప్రాంతాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి



ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాల విద్యార్థులను పరిమితికి మించి ఆటోలు, ఇతర వాహనాల్లో తరలించే వారిపై రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఓవర్‌లోడింగ్‌కు పాల్పడే వాహనాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్టీఓ అధికారిని ఆదేశించారు. జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసైన వారికి అవసరమైన వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. డీ-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, దరఖాస్తులను స్వీకరించి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబపరమైన నష్టాలను విద్యార్థులకు వివరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టడం ఒక్క శాఖ బాధ్యత మాత్రమే కాదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా, విద్య, మహిళా మరియు శిశు సంక్షేమ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి మత్తు పదార్థాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, అటవీ శాఖ అధికారి నీరజ్, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో గొర్రెల మృతి చాలా బాధాకరం







-బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి మండలంలోని మూలసాల గ్రామంలో పిడుగుపాటుకు 24 గొర్రెలు మృతి చెందిన ఘటన చాలా బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మంగళవారం రోజున పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో పిడుగుపాటుతో గొర్రెల మృతి చెందిన సంఘటన స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావుపరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ.. మూలసాల గ్రామానికి చెందిన బోయిని సదయ్య, కాసు నరేష్‌లకు చెందిన గొర్రెలను అన్నయ్యకుంట చెరువు సమీపంలో మేపుతుండగా అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం సమయంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో మందలోని 24 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయని ఈ సంఘటన చాలా బాధాకరమని అన్నారు. అకాలంగా సంభవించిన ఈ ఘటనతో గొర్రెల కాపరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని తమ కళ్ల ముందే గొర్రెలు మృత్యువాత పడటంతో సదయ్య, నరేష్ కన్నీరుమున్నీరుగా విలపించడం శోచనీయమని గొర్రెల పెంపకమే తమ జీవనాధారమని, ఒక్కసారిగా ఇంత పెద్ద సంఖ్యలో గొర్రెలు మృతి చెందడంతో నష్టపోయారని వారికి ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని తెలిపారు. సంఘటన స్థలం నుండే జిల్లా కలెక్టర్ కి ఫోన్ కాల్ ద్వారా మాట్లాడటం జరిగిందని కలెక్టర్ కి మృతి చెందిన గొర్రెలను నమోదు చేసి, ప్రభుత్వ నుండి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మూలసాల గ్రామస్థులు, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన పాదాలే జీవితానికి బలమైన పునాది

-హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి వైద్యుడు ఆదిత్య సోమయాజి సూచన

జగిత్యాల, సెప్టెంబర్ 22 (తెలంగాణ పత్రిక):

ఆరోగ్యమైన పాదాలే మనిషి చురకైన జీవితానికి బలమైన పునాదని హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రి వైద్యుడు ఆదిత్య సోమయాజి సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పాదం మడమ సమస్యలు చికిత్సలో ఆధునిక పురోగతులు తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. పాదం మడమ సమస్యలు చాలా సాధారణమైనవే అయినప్పటికీ నిర్లక్ష్యం చేయడంతో నొప్పి ఎక్కువగా అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ఇలాంటి సమస్యలు తరుచుగా కాలు బెనకడం క్రీడల వచ్చే గాయాలు




మధుమేహంతో సమస్యలు ఎక్కువగా వస్తాయన్నారు. వీటిని ఆరంభ దశలోనే గుర్తించి వైద్యులను సంప్రదించాలన్నారు. సమస్య తీవ్రతరం అయితే శాశ్వత వైకల్యం పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇలాంటి సమస్యలకు ఆధునిక స్కానింగ్ పద్దతులతో ఖచ్చితంగా సమస్యను గుర్తించి యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో చికిత్సలు అందిస్తున్నామన్నారు. అత్యాధునిక ఇంప్లాంట్లు త్రీడి ప్రింటింగ్ సాంకేతికతతో క్లిష్టమైన ఎముక విరుగుళ్లు పాద వికృతుల లోపాలను కూడా సమర్థవంతంగా చికిత్స చేయవచ్చునన్నారు. అవసరమైతే యాంకిల్ జాయింట్ మార్పిడి ద్వారా నడకను మెరుగుపరచవచ్చునన్నారు. ఇలాంటి చికిత్సలు హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేయడంతో ఎంతో మంది ఆధునిక ఫిజియాతెరపి పునరావాస చికిత్సలతో రోగులు త్వరగా తమ రోజు వారీ పనులు ఉద్యోగం క్రీడలకు తిరిగి వెల్లుతున్నారన్నారు. ఆరోగ్య వంతమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ పాదం మడమ నొప్పిని నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్లు ధనుంజయ పాలకుర్తి నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# నేడు మూగ బాషల దినోత్సవం

-లెక్చరర్ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,సెప్టెంబర్ 22,(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ప్రతి ఏటా సెప్టెంబర్ 23వ తేదీని ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ సైన్ లాంగ్వేజెస్ సైగ భాషల దినోత్సవంగా జరు పుకుంటారు. మాటలు రాని, వినికి డి లోపం ఉన్న చెవిటి, మూగ వ్యక్తులు సమాజంలో ఇతరులతో భావవ్యక్తీక రణ చేయడానికి ఉపయోగించే సైగ భాష ప్రాధాన్యతను గుర్తించ డం, దానిని ప్రోత్సహించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం.1951 సెప్టెంబర్ 23న వరల్డ్ ఫెడరేష న్ ఆఫ్ ది డెఫ్ అనే సంస్థ ఏర్ప డింది. ఈ సంస్థ స్థాపించబడిన రోజుకు గుర్తుగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 2017లో ప్రకటన చేస్తూ, 2018 నుండి ప్రతి ఏటా సెప్టెం బర్ 23న ఈ దినోత్సవాన్ని అధికారికం గా నిర్వహించడంప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7 కోట్లకు పైగా ఉన్న వినికిడి లోపం ఉన్నవారి హక్కులను కాపాడటంలో ఈ రోజు కీలక పాత్ర పోషిస్తోంది. సమానత్వ పు హక్కు వినికిడి లోపంఉన్న వారికి సంకేత భాష అనేది కేవలం ఒక మాధ్య మం మాత్ర మే కాదు, అది వారి ప్రాథమి క హక్కు.విద్యా,వైద్య, ఉద్యోగ, మరియు సామాజిక రంగాల లో వారు కూడా అం దరితో సమానంగా రాణించడానికి ఈ భాష తోడ్పడుతుంది ప్రపంచ వ్యాప్తంగా 300కి పైగా విభిన్న సైన్ లాంగ్వేజ్‌లు వాడుకలో ఉన్నాయి. వీటితో పాటు అంతర్జాతీయ సైన్ లాంగ్వేజ్ కూడా ఉంది. సైగ భాషలు కూడా సాధారణ మాట్లాడే భాషలంతే పూర్తిస్థాయి వ్యా కరణం మరియు నిర్మాణం కలిగి ఉంటా యని గుర్తించడం అవసర మారుతున్న కాలానికి అనుగుణంగా వార్తా ప్రసారా లు, ప్రభుత్వ సమాచారం, విద్యాబో ధనలలో సైన్ లాంగ్వేజ్ ఇంటర్ప్రీటర్ల వ్యాఖ్యాతలసేవలను విస్తృతంగావిని యోగిస్తున్నారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ విని కిడి లోపం ఉన్నవారిని సాను భూతితో కాకుండా సమాన త్వం తో చూడాలి. పాఠశాల స్థాయి నుంచే ప్రాథమిక సంకే త భాషను విద్యార్థు లకు నేర్పించడం వల్ల ప్రతికూలత లనుఅధిగమించిన మగ్రసమాజ నిర్మాణా నికి పునాదిపడుతుంది. ప్రభుత్వాలు,స్వచ్ఛం ద







సంస్థలు సైన్ లాంగ్వేజ్ అభి వృ ద్ధికి మరింత కృషి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉం ది. బ్రైలి లిపి వల్ల అందులు చదువుకుంటున్నారు. శారీర కలోక ంతో బాధపడుతున్న వారికి చిన్న చూపు చూడకుం డా వారి పరిస్థితిలో కనుగుణం గా అవకాశాలు కల్పిస్తే అద్భు త ఫలితాలు సాధిస్తారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి పాఠశా లలను ఉద్యోగ అవకాశాలు క ల్పించాలి.

## నర్సంపల్లి ఎంపీపీ పాఠశాలలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి, సెప్టెంబర్ 22 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మండలం నర్సంపల్లి గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల వివరాల పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సక్రమంగా నమోదయ్యేలా, అనర్హులైన వివరాలు తొలగించే ప్రక్రియలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవసరమైన అవగాహన కల్పిస్తూ, వారి నుంచి వచ్చే దరఖాస్తులు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హిమబిందు, బూత్ లెవెల్ ఆఫీసర్స్ సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఐవి నివారణకు అవగాహనే ప్రధానం

-దోమకొండ ఎంఈఓ విజయ్ కుమార్



కామారెడ్డి , సెప్టెంబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హెచ్ఐవి నివారణకు అవగాహనే ముఖ్యమని కామారెడ్డి జిల్లా దోమకొండ మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం దోమకొండలోని బాలికల, బాలుర, పలుగడ్డ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్యశాఖ, వై ఆర్ జీ కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కామారెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ మేక నాగరాజు మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాపించే మార్గాలు, లక్షణాల గురించి వివరించారు. హెచ్ఐవి బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను తెలిపారు. హెచ్ఐవి బాధితుల పట్ల వివక్షత చూపరాదని పేర్కొన్నారు. హెచ్ఐవి, ఎస్టిఐ వ్యాధుల రిస్క్ అసెస్మెంట్కు సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీజీ హెచ్ఎంలు శరత్ కుమార్, రాధా లక్ష్మి, జశ్వంత్ రావు, ప్రభుత్వ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ బాలకిషన్, ఎస్ ఎస్ కె అవుట్ రిచ్ వర్కర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అక్షర పాఠశాలలో ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం



ముధోల్:22సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాల ఆవరణలో మంగళవారం ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు) అనే నినాదంతో మొక్కను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ ఐసిఐసి బ్యాంక్ మేనేజర్ సంతోష్ హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తులో స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేందుకు మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పాఠశాల డైరెక్టర్ జారికోట్ సుభాష్ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయికుమార్, అకాడమీ ఇంచార్జీ మధు షిండే, సంతోష్, మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గణపతిని దర్శించుకున్న గంట రాములు యాదవ్



తెలంగాణ పత్రిక ఓదెల సెప్టెంబర్ 22

ఓదెల మండల కేంద్రం ఆర్టిజన్ కాలనీలోని నిర్మాణంలో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం ఓదెలమాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ గణపతినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయానికి 35 వేల విలువగల గ్రిల్స్ గంట రాముల యాదవ్ వితరణగా అందజేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు వారిని దేవాలయానికి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు వీరి వెంట గోపారపల్లి సర్పంచ్ మద్దేన వేణి రవి యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు వేల్పుల ఐలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సై అరవింద్ కుమార్

-గ్రామాల్లో భక్తి భావంతో పండుగలు జరుపుకోవడం అభినందనీయం ఎస్సై అరవింద్ కుమార్



టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూర్ గ్రామ తండాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని భక్తుల కోసం ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమానికి టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినాయకుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, గ్రామ ప్రతినిధులు ఎస్సై అరవింద్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరవింద్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో భక్తిభావంతో పండుగలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. గణేష్ నిమజ్జన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, సోదరభావంతో పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలకు తావులేకుండా పోలీసు శాఖకు సహకరించాలని గ్రామస్తులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్తిరి సిద్ధు, ఉపసర్పంచ్ శ్రీహరి, వార్డు సభ్యుడు చంద్రశేఖర్, స్థానిక నాయకులు రంగులాలు, సురేష్, విట్టల్, సురేందర్, నరేష్ చారి తదితరులతో పాటు గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడిబండ తండాలో గణపతికి ప్రత్యేక పూజలు



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)

ప్రతినిధి పున్నం సారయ్య : తొర్రూరు మండలం గుడిబండ తండాలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ అభిరామ్ నాయక్ ఆహ్వానం మేరకు గణపతి మండపాన్ని సందర్శించిన ఆమె.. కొబ్బరికాయ కొట్టి విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐకమత్యం, సామాజిక సేవకు ప్రతీకగా నిలుస్తాయని ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి ఉత్సవాలు గ్రామాల్లో సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభిరామ్ నాయక్, గ్రామ పెద్దలు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్థులు, యువత, భక్తులు పాల్గొన్నారు.

# జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

-భారత్ పశుధన్ పోర్టల్‌లో ప్రతి పశువుకు సంబంధించిన సమగ్ర వివరాలు నమోదు చేయాలి
-12 అంకెల ప్రత్యేక బార్‌కోడ్ చెవి ట్యాగ్ ద్వారా పశువులకు డిజిటల్ గుర్తింపు కల్పించాలి
-గత నెల నుంచి నేటి వరకు జరిగిన పశుసంవర్ధక శాఖ కార్యక్రమాలు, వి.బి.జి.వై.ఆర్.ఎ.సేవలపై సమగ్ర సమీక్ష
-ప్రతి మండలంలో రైతులకు లబ్ధి చేకూర్చేలా కనీసం 5 ప్రత్యేక పనులను చేపట్టాలని ఆదేశం
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లాలో జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ (ఎన్ డీ ఎల్ ఎం )ను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, గత నెల ఆగస్టు 18వ తేదీ నుండి నేటి వరకు పశుసంవర్ధక శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ సేవలపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షసమీక్ష నిర్వహించారు. మంగళవారం ?సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రొజెక్టర్ ద్వారా వివిధ అంశాలపై సవివరంగా సమీక్షించారు.ముఖ్యంగా గ్రామాల్లోని రైతులకు ప్రత్యక్షంగా లాభం చేకూర్చే వి.బి.జి.వై.ఆర్.ఎ. సంబంధిత సేవలను, ఇతర సంక్షేమ కార్యకలాపాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి మండల పరిధిలోనూ రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా కనీసం 5 విభిన్న పనులను/కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ డిజిటల్ పశుసంపద మిషన్ అమలును భారత్ పశుధన్ పోర్టల్ మొబైల్ యాప్ ద్వారా మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పశువుకు ప్రత్యేక డిజిటల్ గుర్తింపు కల్పించేలా 12 అంకెల బార్‌కోడ్‌తో కూడిన చెవి ట్యాగ్‌ను ఏర్పాటు చేసి, దానిని యజమాని ఆధార్, మొబైల్ నంబర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు.?పశువుల జాతి, వయస్సు, లింగం, పుట్టిన తేదీ, మరణం, పాల ఉత్పత్తి, గర్భధారణ తదితర సమగ్ర వివరాలను భారత్ పశుధన్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. పశువుల క్రయవిక్రయాలు జరిగినప్పుడు వాటి కదలికలను సంబంధిత ట్యాగ్ ఐడీకి లింక్ చేయాలని, ప్రతి పశువుకు అందించే వ్యాక్సినేషన్, వైద్య చికిత్స, కృత్రిమ గర్భధారణ, గర్భ నిర్ధారణ వంటి అంశాలను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు.?గొర్రెలు, మేకల మంద నిర్వహణ, వ్యాక్సినేషన్, కుక్కల నియంత్రణకు సంబంధించిన యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమం, వ్యాధుల పర్యవేక్షణ, పశుసంవర్ధక శాఖ మౌలిక వసతుల మ్యాపింగ్ వివరాలను కూడా యాప్‌లో పొందుపరచాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా, మండల స్థాయిలో అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీలు సమన్వయంతో పనిచేసి, అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించా రు.?ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ అధికారి డా. వేణు గోపాల్ రావు, ఇంచార్జ్ డి.పి.ఓ. శ్రీమాల, మండల పశు వైద్య అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో క్షేత్రస్థాయి భూ సమస్యల పరిశీలన







-ఉప్పట్ల కేసారం ప్రభుత్వ భూమి రికార్డులను పరిశీలించిన తర్వాతే తగు నిర్ణయం తీసుకుంటాం
-రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సింగరేణి భూ సేకరణ పై నిర్ణయం
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్, 22 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపర్యటించి క్షేత్రస్థాయి భూ సమస్యలను పరిశీలించారు.మంగళవారం ?రామగిరి మండలంలోని ఉప్పట్ల కేసరం గ్రామంలోని భూములను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపరిశీలించారు. అనంతరం రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు తో కలిసి భూ నిర్వాసితులతో సమావేశమై వారితో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూఉప్పట్ల కేసారం సర్వే నంబర్ 35 లోని ప్రభుత్వ భూమి స్థలాన్ని పరిశీలించామని, ప్రభుత్వ భూమికి సంబంధించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బుధవారం పేటకు సంబంధించి సింగరేణి సంస్థ భూసేకరణలో భాగంగా ప్రాజెక్ట్ రిపోర్టు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల అభ్యంతరాలు, వారి అభిప్రాయాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాతే భూ సేకరణ పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.?ఈ పర్యటనలో డిసిపి రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, తహసిల్దార్ సుమన్,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలకు పదకొండు స్వర్ణ పథకాలు



-విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ శోభారాణి

కామారెడ్డి ,సెప్టెంబర్ 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల(మర్కల్ ) కామారెడ్డి కి చెందిన విద్యార్థులు కామారెడ్డి నందు జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని,పదకొండు స్వర్ణ పతకాలు, పది రజత పతకాలు, నాలుగు కాంస్య పతకాలు సాధిం చి, సత్తా చాటారు. వివరాల్లోకి వెళ్తే సి. హెచ్. వైష్ణవి అండర్ 20 డిస్కస్ త్రో లో గోల్డ్ మెడల్, ఎస్. దివ్య 800 మీటర్ పరుగు లో గోల్డ్ మెడల్, ఎం. మహే శ్వరి అండర్ 18 జావెలిన్ త్రో లో గోల్డ్ మెడల్, ఎం. వెన్నెల 400 మీటర్ పరుగు లో గోల్డ్ మెడల్, బి. నవ్య శ్రీ అండర్ 20 జావెలిన్ త్రో లో గోల్డ్ మెడల్, బి. ప్రహర్ష అండర్ 20, 400 పరుగు లో గోల్డ్ మెడల్, జె. కీర్తన డిస్కస్ త్రో లో గోల్డ్ మెడల్, కే. దివ్య అండర్ 20 100మీటర్ పరుగు లో గోల్డ్ మెడల్, జి. అర్చన అండర్ 20, 800 మీటర్ పరుగు లో గోల్డ్ మెడల్, పి. ఛాయా 100 మీటర్ పరుగులో గోల్డ్ మెడల్, ఓ. శిరీష అండర్ 18 షాట్ పుట్ లో గోల్డ్ మెడల్,ఎం. సవిత అండర్ 20 డిస్కస్ త్రో లో సిల్వర్ మెడల్, ఆర్. ప్రీతి అండర్ 20,100 మీటర్ పరుగు లో సిల్వర్ మెడల్, ఈ. రాజశ్రీ అండర్- 20-800 మీటర్ పరుగు లో సిల్వర్ మెడల్, పి. రుతిక 400మీటర్ పరుగు లో సిల్వర్ మెడల్, బి. అర్చన అండర్ -18-100 మీటర్ పరుగులో సిల్వర్ మెడల్, ఆర్. రాసాజ్ఞ అండర్ 20 షాట్ పుట్ లో సిల్వర్ మెడల్,సి . హెచ్. శిరీష అండర్ 20-400 మీటర్ పరుగులో సిల్వర్ మెడల్, మనుష బాయి అండర్- 20 - 400 మీటర్ పరుగులో సిల్వర్ మెడల్, ఎం. అమృత జావెలిన్ త్రో లో సిల్వర్ మెడల్, కే. స్వప్న అండర్ -20 జావెలిన్ త్రో లో సిల్వర్ మెడల్ టి .భవాని అండర్ -20-800 మీటర్ పరుగు లో బ్రాంజ్ మెడల్, ఎన్. స్పందన అండర్ -20-100మీటర్ పరుగులో బ్రాంజ్ మెడల్, ఎం. గాయత్రి షాట్ పుట్ లో బ్రాంజ్ మెడల్, జి. లావణ్య డిస్కస్ త్రో లో బ్రాంజ్ మెడల్, సాధించారు. ఎం. అమృత, వైష్ణవి, బి. నవ్యశ్రీ, ఎం. మహేశ్వరి, బి. ప్రహర్ష, జి. అర్చన, ఎం. వెన్నెల లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు స్టేట్ లెవెల్ లో జరుగబోయే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భ ంగా ఈ పోటీలను నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లె టిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, డాక్టర్. అనిల్ కుమార్ లు విద్యార్థులను అభినందించారు. మరియు చక్కని ప్రతిభ కనబరిచినందుకు గాను విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి తో పాటు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# వేములవాడలో గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి





**-200 మంది పోలీసు అధికారులు,సిబ్బందితో పటిష్ట భద్రత.**
**-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలి.**
**-ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా పికెట్స్ ,పుష్పింగ్ పార్టీ లఏర్పాటు.**
**-నిర్ణిత సమయానికి నిమర్జనం పూర్తి చేసి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలి.**
**-శోభాయాత్రలో డి.జే లకు అనుమతి లేదు,నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహిస్తే చర్యలు తప్పవు.**

వేములవాడ, సెప్టెంబర్,22, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఆలయ గుడి చెరువు వద్ద ఏర్పాట్లను మంగళవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ.వేములవాడ పట్టణ పరిధిలో సుమారు 320 గణేష్ మండపాల్లో గణనాథులు కొలువుదీరగా, బుధవారం నిర్వహించనున్న గణేష్ నిమజ్జనం, శోభాయాత్రను "జీరో యాక్సిడెంట్ -- జీరో ఇన్సిడెంట్" లక్ష్యంతో ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.నిమజ్జనం సందర్భంగా 200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ డైవర్షన్లు తదితర భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పికెట్లు, పుషింగ్ పార్టీలను ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి శాంతియుత వాతావరణంలో నిమార్జనం పూర్తి అయ్యేలా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలకు అనుగుణంగా ప్రణాళిక చేసుకోవాలని, ఏలాంటి గొడవలు,అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా సహకరించాలని కోరారు. గణేష్ నిమజ్జనం, శోభాయాత్రలో నిబంధనలు తప్పక పాటించాలి. నిమజ్జనం రోజున ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదు.నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే చర్యలు తప్పవు.గణేష్ మండపాల నిర్వాహకులు నిర్దేశించిన సమయానికి ఆలస్యం చేయకుండా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.శోభాయాత్ర సమయంలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పాటలు వినిపించడం, బాణాసంచా కాల్చి ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.శోభాయాత్రలో క్రమపద్ధతిలో క్యూ పాటిస్తూ, వాహనాలు మంచి కండిషన్‌లో ఉండేలా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొని ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.శోభాయాత్రలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన పోలీస్ వారికి సమాచారం అందించాలి.శోభాయాత్ర సందర్భంగా పాల్గొనే భక్తులకు, ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలిలి.

# పూర్తికావస్తున్న బస్సు డిపో పనులు





**-దసరా వరకు ఆర్టీసీ బస్సు డిపో ప్రారంభం.**
**-నాణ్యత ప్రమాణాలతో డిపో పనులు చేపట్టాలి..**
**-రాష్ట ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు**
**-చింతకుంట విజయరమణ రావు..**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 22 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రూ. 8 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆర్టీసీ డిపో పనులను మంగళవారం రోజున ఆర్టీసీ అధికారులు స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు ముందుగా పెద్దపల్లి, పట్టణ కేంద్రంలోని పలు వినాయక మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణరావు మాట్లాడుతూ.పెద్దపల్లి చిరకాల స్వప్నం అయినటువంటి పెద్దపల్లి బస్సు డిపోను రూ.8 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం చేత మంజూరు చేయించుకోవడం జరిగిందని ఆ బస్సు డిపో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. డిపో నిర్మాణ పనులు పూర్తి నాణ్యత ప్రమాణాలతో జరుగుతున్నాయని దసరా నాటికి దేవి నవరాత్రుల్లో బస్సు డిపో ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. డిపోలో మిగిలి ఉన్న పనులు త్వరగా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు సింగిల్ విండో చైర్మన్ ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సింగపూర్ విద్యావ్యవస్థ పై జిల్లా ఉపాధ్యాయుల అధ్యయనం

కామారెడ్డి , సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సింగపూర్ విద్యావ్యవస్థ పై తెలంగాణ ఉపాధ్యాయులు పరిశీలనా నివేదికను రూపొందించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఆడ్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు బండారి సుమలత సింగపూర్ లోని జాతీయ విద్యాసంస్థను సందర్శించి ఈ నివేదికను సమర్పించారు. సదరు సంస్థలోకి ప్రవేశించిన వెంటనే ప్రతిప్రదేశంలోనూ పచ్చదనం కనిపించిందని, ప్రతిమూలలో మొక్కలు, చెట్లు ఆకట్టుకున్నాయని సుమలత పేర్కొన్నారు. విరమణ పొందిన ఉపాధ్యాయురాలు క్రిస్టినా భారతదేశం నుంచి వచ్చిన ప్రతినిధులకు సమావేశ మందిరంలో స్వాగతం పలికారని, 1935 నుంచి సింగపూర్ విద్యా వ్యవస్థలో జరిగిన అభివృద్ధిని ఇతర దేశాల విద్యా వ్యవస్థలతో పోల్చి వివరించారని తెలిపారు.

**నాలుగు అధికారిక భాషలు**



సింగపూర్ లో ఆంగ్లం, మలయ్, మాండరిన్, తమిళం అనే నాలుగు అధికారిక భాషలు ఉన్నాయని, వీటిలో ఆంగ్లం ప్రధాన బోధనా భాష అని, విద్యార్థులు ఆంగ్లాన్ని మొదటి భాషగా, తమ మాతృభాషను రెండవ భాషగా అభ్యసిస్తారని నివేదికలో పేర్కొన్నారు. బోయినపల్లి వినోద్ కుమార్ బాలల విద్య ప్రైవేటు ఆధ్వర్యంలో బాలల ప్రారంభ విద్య ప్రభుత్వ ఆధ్వర్యంలో పూర్తిగా నిర్వహించబడదని, తల్లిదండ్రుల ఎంపిక ఆధారంగా ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తాయని, ఆటల ద్వారా నేర్చుకునే విధానం అమలులో ఉందని తెలిపారు.

# విఘ్నరాజ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ



పాలకుర్తి సెప్టెంబర్ 22(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా జనగామ రోడ్డులోని విఘ్నరాజా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ భరత్ సుమన్,ఎస్సై పవన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో విఘ్నరాజా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చారగొండ్ల రవికుమార్,ప్రధాన కార్యదర్శి శ్రీపాద సోమేశ్వర చారి,కోశాధికారి కందాటి భాస్కర్ రెడ్డి,కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# బీబీ పేటలోగణేష్ నిమజ్జనానికి చెరువుని సిద్ధం చేసిన అధికారులు



కామారెడ్డి, సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట మండలంలోని మహంకాళి ఆలయం వద్ద గల పెద్ద చెరువును ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు పంచాయతీ కార్యదర్శి కలిసి గణేషుల నిమజ్జనానికి దారిని విద్యుత్ దీపాలతో సిద్ధం చేశారు మహంకాళమ్మ గుడి నుండి చెరువు నీటి వద్దకు గల దారిని జేసీబీ సహాయంతో చదును చేసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చేశారు పంచాయతీ సిబ్బంది సహాయంతో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వాటికి విద్యుత్ దీపాలను అమర్చారు ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటామని ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్ తెలిపారు భక్తులకు ఇబ్బంది కలిగితే తమకు తెలియజేయాలని ఉత్సవాల సందర్భంగా ఎవరు ఇబ్బంది పడకూడదని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పల సాయినాథ్. వార్డు సభ్యులు అసిఫ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని సేవలో సిరికొండ

**-విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో విఘ్నాలన్ని తొలగిపోయి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**



జయశంకర్ భూపాలపల్లిజిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్,22

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మంగళవారం పర్యటించారు. మండల కేంద్రంలోని శ్రీ సాంబమూర్తి సామూహిక దేవాలయాన్ని సందర్శించి..వినాయకుని సేవలో పరితపించారు. అనంతరం ముదిరాజ్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాన్ని సందర్శించి యువకులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విగ్నేశ్వరుని కృపాకటాక్షాలతో విఘ్నాలన్ని తొలగిపోయి..ప్రజలంతా పాడి పంటలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో, కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం నిర్వహించబోయే నిమజ్జనం సందర్భంగా..ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రమాదాలు సంభవించకుండా..జాగ్రత్తలు పాటించి వినాయకుని నిమజ్జనం జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మేదరమట్ల గ్రామం మాజీ సర్పంచ్ కొనుకటి అరవింద్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పడిదల మోహన్ రావు, అరికాంతపు అన్నారెడ్డి, పడిదల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## అరుణోదయ కళాకారుల కరపత్రాల ఆవిష్కరణ



కామారెడ్డి ,సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అరుణోదయ సాంస్కృతిక సమైక్య రంగంలో తన ఆట పాట మాట ను కళల రూపంలో 50 సం. రములనుండి తనదైన శైలిలో కళా ప్రదర్శనలు ఇచ్చిన సందర్భంగా ఈ నెల 26,27,28, తేదీల్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆర్టీసీ ఎక్స్ రోడ్డు వద్ద జరిగె కళా ఉత్సవాలను పురస్కరించుకుని దేశంలోని నలుమూలల నుంచి వచ్చే కవులు, కళాకారులు, మేదావులు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొనే కార్యక్రమంయొక్క కరపత్రంను కోణాపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద ఆవిష్కరించిన కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా రైతుకూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెప్యాల బస్వరాజు సమక్షంలో గ్రామస్తులు అట్టి కరపత్రాన్ని ఆవిష్కరించారు.

## ఉత్తమ అధ్యాపకురాలికి సన్మానం



కామారెడ్డి ,సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి శివారు బేసిక్ వద్దగలతెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆచార్య కే లావణ్య కి తెలంగాణ ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించిన సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలోని తెలుగు తులనాత్మక అధ్యయన శాఖ అధ్యాపకులు డా. కనకయ్య, డా. శ్రీను కేతావత్. డా. సయ్యద్ ఆఫ్రిన్ బేగం శ్రీకాంత్. డా మహిపాల్ పుష్ప గుచ్చము అందించి, శాలువాతో సత్కరించారు.

## ప్రభుత్వం అంబెడ్కర్ అభయాస్తాన్ని ప్రారంభించాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు



కామారెడ్డి ,సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లామాచారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అవయస్తాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దళిత బంధు పేరుమీద పది లక్షల రూపాయలు వాళ్ల పార్టీ కార్యకర్తలు నాయకులకు ఇచ్చారు కాబట్టి ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు దూరమైందన్నారు దీన్ని సొమ్ము చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వాళ్లు 10 లక్షల రూపాయలు ఇస్తే మేము అధికారంలోకి వస్తే అంబేద్కర్ మీద 12 లక్షలు ఇస్తామని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని నిరుపేదలకు 12,000 ఇస్తామని ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని ఇట్లా అనేక హామీలు ఇచ్చే అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలు కోసం ప్రయత్నం చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు ఎన్నికల్లో రాజ్యం కోసమో ఓట్ల కోసమో పదవులు కుర్చీ కోసం మీరు హామీలు ఇచ్చినట్లయితే గత ప్రభుత్వాలకు పట్టిన గతే మీ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు ఈ హామీల అమలు కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వెంకట్ జిల్లా లిమ్యా నాయక్ పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలు తీరుపై సమీక్షించిన సీఎం

-పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్

కామారెడ్డి ,సెప్టెంబరు 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాష్ట్ర రాజధాని లోనిసచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ప్రారంభమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టశ1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క , మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గార్లతో కలిసి పాల్గొన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ హాజరైన ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేల్, మట్టా రాగమయి, వెడ్మ బొజ్జు, మురళి నాయక్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సివి ఆనంద్, ఎస్సీ ఎస్టీ కమిషన్స్ చైర్మన్లు, సభ్యులు, ఉన్నతాధికారులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన చట్టం అమలుపై స్టేట్ లెవల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి అధ్యక్షతన స్టేట్ లెవల్ హైపవర్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న సహాయం, పునరావాసంపై సమీక్షలో చర్చ. చట్టంపై అవగాహన కార్యక్రమాలు, కేసుల విచారణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులు, మొబైల్ కోర్టుల పనితీరుపై చర్చించారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ భద్రతా చర్యలు

-మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :( తెలంగాణ పత్రిక) సెప్టెంబర్, 22



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల పరిధిలో గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గణేష్ ఉత్సవ కమిటీలు వీలైనంత త్వరగా పూజా కార్యక్రమాలను ముగించి, వెలుతురు ఉన్న సమయంలోనే విగ్రహాలను జాగ్రత్తగా నిమజ్జన ప్రదేశాలకు తరలించాలని సూచించారు. శోభాయాత్రలో చిన్నారులు, మహిళలు పాల్గొన్నప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ట్రాక్టర్లు, ఇతర వాహనాలపై ప్రయాణించే చిన్నారులు ప్రమాదాలకు గురికాకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలను ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా డీజేలు వినియోగించడం, బాణాసంచా కాల్చడం నిషేధం అని తెలిపారు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ముగించుకుని నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమం మతసామరస్యానికి ప్రతీకగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ ముప్పు సురేష్ విజ్ఞప్తి చేశారు.

# G.O 97 రద్దూ చెయ్యాలి మా భవిష్యత్ తోటి ఆటలోద్దు









-పాలిటెక్నిక్ కలశాల నుండి ర్యాలి విద్యార్థినుల అపై మెదక్ చౌరస్తాలో దర్నా
-శక్తి స్కీమ్, వై ఐ ఎస్ యు, లు వద్దే వద్దు
-బాజపా మద్దతు తో శివాజీ విగ్రహం ఎదుట బైటైంపు అపై నిరాసన

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 22 సెప్టెంబరు

G.O 97 రద్దూ చెయ్యాలి మా భవిష్యత్ తోటి ఆటలోద్దు అంటూ పాలిటెక్నిక్ కలశాల విద్యార్థినులు పాలిటెక్నిక్ కలశాల నుండి ర్యాలి గా వస్తు అపై మెదక్ చౌరస్తాలో దర్నా నిర్వహించారు.వారికి భారతీయ జనతా పార్టీ మద్దత్తుగా నిలిచింది. విద్యార్థులు మాట్లాడుతు తమకూ ఖస్త్రష ఆమోదం వద్దనీ ఎ ఐ సి టి ఆమోదం కావలని అన్నారు.తాము మూడు సంవత్సరములు కష్టపడి చదివి అ తర్వత బి టెక్ రెండవ సంవత్సరములోకి వె ల్లె పద్దతి బాగుందని తమకు జి ఓ 97 ద్వార అన్యాయం జరగనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దర్నా కార్యక్రమములో 300 మందీ పాలిటెక్నిక్ విద్యార్థిని లు బారతీయజనతాపార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్, నాయిని ప్రసాద్,సతీష్, ఎమ్ ఎల్ ఎన్ రెడ్డి, బొల్లారంసాయి, విక్కీ, మేకల సాయి ,సాయికిరణ్ యాదవ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో దళారీ వ్యవస్థకు తావులేదు

-రైతులు, భూ హక్కుదారులు అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్ మద్దినేని మురళి

తెలంగాణ పత్రిక దమ్మపేట, సెప్టెంబర్ 22




దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయంలో దళారీ వ్యవస్థకు ఎలాంటి అవకాశం లేదని డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ), తహసీల్దార్ మద్దినేని మురళి స్పష్టం చేశారు. దళారులు తిరిగి తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారంటూ వస్తున్న ప్రచారాల నేపథ్యంలో రైతులు, భూ హక్కుదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తహసీల్దార్ మార్పుపై దళారుల ప్రచారాన్ని నమ్మొద్దు ప్రస్తుత తహసీల్దార్ పదవిలో కొంతకాలమే ఉంటారని, అనంతరం తమకు అనుకూలమైన అధికారులు వస్తారంటూ కొందరు దళారులు రైతులను నమ్మించే ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి ప్రచారాలను నమ్మి ఎవరూ మోసపోవద్దని తెలిపారు. భూ వ్యవహారాలు చట్టబద్ధంగానే నిర్వహించాలి భూ బదిలీలు, పట్టా పుస్తకాలు, పాస్‌బుక్కులు, ఇతర భూ సంబంధిత వ్యవహారాలన్నింటినీ రెవెన్యూ చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా మాత్రమే నిర్వహించుకోవాలని సూచించారు. దళారులను ఆశ్రయించడం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని భావించవద్దన్నారు. దళారుల పేరుతో డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయాలి ఎవరైనా దళారులు “పట్టా పుస్తకాలు ఇప్పిస్తాం, పాస్‌బుక్కులు ఇప్పిస్తాం, భూ సమస్య పరిష్కరిస్తాం” అంటూ డబ్బులు లేదా ఇతర ప్రయోజనాలు కోరితే వారి మాటలు నమ్మవద్దని తహసీల్దార్ సూచించారు. వెంటనే దమ్మపేట తహసీల్దార్ కార్యాలయానికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. దళారులపై నిఘా ప్రభుత్వ కార్యాలయాల్లో దళారీ వ్యవస్థను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి వ్యక్తుల కార్యకలాపాలపై నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు, భూ హక్కుదారులు అప్రమత్తంగా ఉండి దళారుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.దళారీ వ్యవస్థ పట్ల తస్మాత్ జాగ్రత్త.. భూ వ్యవహారాల్లో చట్టబద్ధమైన విధానాలనే అనుసరించండి. -- మద్దినేని మురళి డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ), తహసీల్దార్, దమ్మపేట

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి సీఐటీయూ

ఆధ్వర్యంలో ధర్నా దమ్మపేట:

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలు, వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సీఆర్పీ నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పరిష్కారం లభించడం లేదన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వంట మెనూ అమలు చేయడం భారంగా మారిందన్నారు. ఒకవైపు వంట చేసి భోజనం అందిస్తున్న కార్మికులకు సకాలంలో బిల్లులు, వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ ఇంద్రాపార్క్ వద్ద ధర్నాకు వెళ్లేందుకు ప్రయత్నించిన కార్మిక నాయకులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం కార్మికుల సమస్యలను అణచివేసే వైఖరిని ప్రదర్శిస్తోందని ఆయన విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని, పెండింగ్ వేతనాలు, వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వంటకు అవసరమైన గ్యాస్, కోడిగుడ్లను ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని కోరారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, సత్యవతి, శ్రీదేవి, ఈశ్వరమ్మ, జయ, రాములమ్మ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ నిధులు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22:**

పేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన ఎల్వోసీ పత్రాలను మంగళవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చొరవతో మంజూరైన ఈ ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులతో



వైద్యం పొందలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

**ఎల్వోసీ లబ్ధిదారులు**

130వ డివిజన్ సుభాష్‌నగర్: నరసింహబస్తీకి చెందిన ఇర్ఫానా బేగం భర్త ఎండీ. గౌస్‌కు రూ.2 లక్షలు. 131వ డివిజన్ కుత్బుల్లాపూర్: పద్మానగర్ ఫేజ్-తోటికి చెందిన బొమ్మగాని రియాన్స్ తండ్రి గౌతమ్‌కుమార్‌కు రూ.1.10 లక్షలు. 132వ డివిజన్ జీడిమెట్ల: కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన పి. సుకన్య భర్త నర్సింగ్‌రావుకు రూ.1.50 లక్షలు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్‌రావు, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, కిషోర్‌చారి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్‌రెడ్డి, సమ్మయ్య నేత, గుబ్బల లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్, రమణారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, కళ్లెం శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-పాఠశాల విద్యార్థులను తరలించే ఆటోలపై కఠిన నిఘా**
**-అక్రమ ధాబాల తొలగింపునకు చర్యలు**
**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి, సెప్టెంబర్ 22, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డిజిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అటవీ శాఖ జిల్లా అధికారి నీరజ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను నియంత్రించడం, ప్రమాదాల సంఖ్యను తగ్గించడం, వాహనదారులు, పాదచారుల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు.

**ఎన్‌హెచ్-44పై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, యానిమల్ అండర్‌పాస్‌లు**

ఎన్‌హెచ్-44పై పాదచారుల భద్రత కోసం అవసరమైన ప్రాంతాలను గుర్తించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వన్యప్రాణులు, ఇతర జంతువులు



రహదారిని సురక్షితంగా దాటేందుకు అవసరమైన ప్రాంతాల్లో యానిమల్ అండర్‌పాస్‌ల ఏర్పాటుపై చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ అవసరమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి, వాటి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు.

**విద్యార్థులను తరలించే ఆటోలపై కఠిన నిఘా**

పాఠశాల విద్యార్థులను పరిమితికి మించి ఆటోల్లో తరలిస్తున్న ఘటనలపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడింగ్‌కు పాల్పడుతున్న ఆటోలపై రవాణా శాఖ అధికారులు ఇప్పటికే జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల సమయాల్లో విద్యార్థులను తరలించే ఆటోలపై నిరంతరం నిఘా కొనసాగించాలని, పరిమితికి మించి విద్యార్థులను తరలించే వాహనాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరిమితికి మించి విద్యార్థులను తరలించే ఆటోల్లో తమ పిల్లలను పంపకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

**ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161పై అక్రమ ధాబాల తొలగింపు**

జాతీయ రహదారుల వెంట అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న అక్రమ ధాబాలపై కూడా సమావేశంలో సమీక్షించారు. ముఖ్యంగా ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161 వెంట ఉన్న అక్రమ ధాబాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్‌హెచ్-161పై ఇప్పటివరకు 42 అక్రమ ధాబాలకు నోటీసులు జారీ చేయగా, 7 ధాబాలకు రహదారి ప్రవేశ మార్గాలను (యాక్సెస్) తొలగించినట్లు అధికారులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రహదారి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి వాటిపై తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి





**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 22 మంచిర్యాల జిల్లా ప్రతినిధి :**

ప్రభుత్వ పాఠశాలలలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను మండల తహసిల్దార్ జ్యోత్స్న తో కలిసి పరిశీలించారు.భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు.గ్రామ నక్షాలు,రైతుల సంబంధిత భూముల నిర్ధారణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి,ఆసరా పింఛన్ల దరఖాస్తుల పరిశీలన వివరాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గర్భిణుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవ అందించాలని, గర్భిణులు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు చేసుకొని,పౌష్టిక ఆహారం తీసుకోవాలని, తప్పనిసరిగా ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు.మండల తహసిల్దార్ కార్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో మ్యాపింగ్ కాని,అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన వేగవంతం చేయాలని,అర్హత గల ప్రతి ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వివిధ దృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో భారత జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో తలపెట్టిన గోశాల కొరకు డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జాతీయ రహదారుల సంస్థ పి.డి. అజయ్ మణికుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తహసిల్దార్ కృష్ణ లతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గోశాల కొరకు జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో 1 ఎకరం 15 గుంటల విస్తీర్ణంలో గోశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు మంచి ర్యాల పట్టణంలో అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయక మండలిని సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని కుల, మతాలకు అతీతంగా సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా అందరూ కలిసి జరుపుకోవాలని,నిమజ్జన ప్రాంతాలలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆస్పత్రిలో నిషేధిత వస్తువుల కలకలం

**-సందర్శకుల తనిఖీల్లో గుట్కా, మద్యం, సిగరెట్లు..**
**-భద్రతా సిబ్బందితో వాగ్వాదాలు**



**తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 22 హైదరాబాద్:**

గాంధీ ఆస్పత్రికి రోగులను పరామర్శించేందుకు వచ్చే కొందరు సహాయకులు, సందర్శకులు నిబంధనలకు విరుద్ధంగా గుట్కా, మద్యం, కల్లు, సిగరెట్లు, బీడీలు వంటి నిషేధిత వస్తువులను తీసుకువ స్తున్నట్లు సమాచారం. దీంతో ఆస్పత్రి భద్రతా సిబ్బంది ప్రవేశ ద్వారాల వద్ద తనిఖీలను ముమ్మరం చేశారు. సందర్శకుల తనిఖీల్లో లభిస్తున్న నిషేధిత వస్తువులను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకుని ఆస్పత్రి సెల్లార్‌లో భద్రపరుస్తున్నారు. రోజురోజుకూ స్వాధీనం చేసుకున్న వస్తువుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో సెల్లార్‌లో గుట్కా ప్యాకెట్లు, మద్యం సీసాలు, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు పెద్ద మొత్తంలో కనిపిస్తున్నాయి.

**-తనిఖీల సమయంలో వాగ్వాదాలు**

ప్రవేశ ద్వారాల వద్ద భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిషేధిత వస్తువులు పట్టుబడటంతో కొందరు సందర్శకులు వారితో వాగ్వాదానికి దిగుతున్నట్లు సమాచారం. తనిఖీలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. మరికొన్ని సందర్భాల్లో భద్రతా సిబ్బందిపై దాడులకు పాల్పడిన ఘటనలు కూడా చోటుచేసుకు ంటున్నాయని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి. దీంతో విధులు నిర్వహి స్తున్న సిబ్బందికి భద్రత కల్పించడంతో పాటు ఆస్పత్రి ప్రాంగణంలో నిబంధనలు కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు.

**-భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలి**

ఆస్పత్రి ప్రాంగణంలో నిషేధిత వస్తువుల వినియోగం వల్ల రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలోకి ఇటువంటి వస్తువులు రాకుం డా ప్రవేశ ద్వారాల వద్ద తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయాలని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిషేధిత వస్తువులను తీసుకువ చ్చేవారితో పాటు భద్రతా సిబ్బంది విధులకు ఆటంకం కలిగించే వారిపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రోగుల చికిత్సకు ఆటంకం కలగకుండా ఆస్పత్రిలో ప్రశాంత వాతావరణం ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

## ఓయోలో యువతి అనుమానాస్పద మృతి

**-ప్రియుడు పరారీ..**
**-గదిలో రక్తపు మరకలు, మద్యం సీసాలు గుర్తింపు**

**తెలంగాణ పత్రిక , (సెప్టెంబర్ 22) హైదరాబాద్ :**




మాదాపూర్‌లోని ఓయో హోటల్‌లో యువతి అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. సిద్ధిఖీనగర్‌లోని రోడ్ నంబర్-5లో ఉన్న హోటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతురాలిని ఏపీలోని విశాఖపట్నా నికి చెందిన షారోన్ నిఖితా టోప్పోగా పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం.. యువతి తన ప్రియుడు శ్రీనివాస రవితేజతో కలిసి హోటల్‌లో గది బుక్ చేసుకుంది. ఇద్దరూ హోటల్‌లో చెక్‌ఇన్ అయ్యారు. అయితే అర్ధరాత్రి సమయంలో రవితేజ హోటల్ సిబ్బందిని సంప్రదించి, తనతో వచ్చిన యువతి అపస్మారక స్థితిలోకి వెళ్లిందని తెలిపాడు. సిబ్బంది సహాయంతో ఆమెను కొండాపూర్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

**-గదిలో రక్తపు మరకలు**

సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు హోటల్‌కు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. యువతి ముఖం, తల భాగంలో గాయాలు, వాపులు ఉన్నట్లు గుర్తించారు. దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. యువతి, ఆమెతో వచ్చిన వ్యక్తి బుక్ చేసుకున్న 303వ గదిని పోలీసులు పరిశీలించారు. గోడలు, బెడ్‌షీట్‌పై రక్తపు మరకలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. గదిలో ఖాళీ బీర్, విస్కీ బాటిళ్లు కూడా లభించినట్లు పోలీసులు తెలిపారు.

**-ప్రియుడు పరారీ**

యువతి మృతిచెందిన విషయం వెలుగులోకి వచ్చిన అనంతరం ఆమెతో పాటు హోటల్‌లో ఉన్న శ్రీనివాస రవితేజ అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు గుర్తించారు. అతని ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. రవితేజ ఫోన్ చివరి లొకేషన్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో నమోదైనట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ అయినట్లు తెలుస్తోంది.

**-ఆధారాల సేకరణ**

ఘటనపై క్లూస్ టీమ్ హోటల్ గదిలో ఆధారాలను సేకరిస్తోంది. గదితో పాటు హోటల్ పరిసరాల్లోని పరిస్థితులను పోలీసులు పరిశీలిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీలను సేకరించి విశ్లేషిస్తున్నారు. యువతికి గాయాలు ఎలా ఏర్పడ్డాయి? ఆమె మృతికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? హోటల్ గదిలో ఏం జరిగింది? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక, ఫోరెన్సిక్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాల ఆధారంగా మృతికి గల కారణాలను నిర్ధారించే ప్రయత్నం చేస్తున్నారు.